సూర్య
కర్నూలు | నంద్యాల
బుధవారం | 06 డిసెంబర్ 2023 | పేజీలు 8

## సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు
# సిద్ధం కావాలి

- ఎన్నికల నోడల్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని జిల్లాకలెక్టర్ జి.సృజన నోడల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్నికల నోడల్ అధికారులతో ఇంట్రోడక్టరీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు 6నెలల కంటే తక్కువ సమయం


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ జి.సృజన, ఎస్పీ జి.కృష్ణకాంత్

ఉంది. నోటిఫికేషన్ వచ్చే వరకు ఉండి, అప్పటికప్పుడు హడావిడిగా పనులు చేయడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది కాబట్టి ఎన్నికల నిర్వమణకు ముందుగానే నోడల్ అధికారులను నియమించామని, కొన్ని పనులను ఇప్పటి నుంచే మిగతా 2లో

# ముంచెత్తిన తుఫాన్

- గత రెండ్రోజులుగా కురుస్తున్న వర్షాలు
- కల్లాల్లో తడిచిన ధాన్యం
- పంటను కాపాడుకునేందుకు రైతాంగం అవస్థలు

## తుఫాన్ దెబ్బతో
## వరి రైతాంగం విలవిల

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్:** తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు రైతాంగానికి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. కల్లాల్లో ధాన్యం తడిచి పోవడంతో రైతులు పడుతున్న అవసవ్థలు అన్నీఇన్ని కావు. కొందరు రైతులు పంటను కాపాడుకునేందుకు ధాన్యం రాసులపైన పట్టలను కప్పి ఉంచారు. అయినప్పటికీ వర్షం కురువడంతో పట్టలపై నీరు నిలిచివుంది. ఈ క్రమంలో ధాన్యం తడవడంతో రైతాంగం అవస్థలు పడుతున్నారు. వివరాల్లోకి వెళితే... బండి ఆత్మకూరు మండలంలో జూలై నెలలో సుమారు 25వేల ఎకరాలలో వరి పంటను సాగుచేశారు. ఎకరాకు రూ.30వేలకు పైగా పెట్టుబడి ఎట్టారు. అయితే పంట చేతికి వస్తున్న సమయంలో కురుస్తున్న మిగతా 2లో


సంత జూటూరులో నేలకొరిగిన వరిసాగు

**హొళగుంద, మేజర్‌న్యూస్:** వరి, మిరప రైతన్నలను మిచౌంగ్ తుఫాన్ ముంచుతుంది.రెండు రోజులుగా మండలంలో తుఫాన్ ప్రభావం ఏర్పడడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. దిగువ కాలువ కింద వరి పంటలను సాగు చేసిన రైతులు వరి పటంను కోసి ఫోలంలో,కాలువ గట్టుకు, ఫోర్‌మిల్లులో ధాన్యాన్ని ఆరబోశారు. తుఫాన్ కారణంగా ఆకాలంగా చినుకులు మిగతా 7లో


తుఫాన్ వల్ల వరి ధాన్యానికి తారుపట్ళు కప్పిన దృశ్యం

## రైతన్నలను ముంచుతున్న
# మిచౌంగ్ తుఫాన్

- ఇబ్బందులు పడుతున్న రైతులు

# ఇక జిల్లాగా ఆదోని?

- వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా సీఎం జగన్ అడుగులు
- గుంతకల్లు రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఆదోని జిల్లా
- సీఎం జగన్ టేబుల్‌పై ఆదోని జిల్లా ఫైల్

**ఆదోని, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతమైన ఆదోని రెవెన్యూ డివిజన్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వెనుకబడ్డ ప్రాంతంగా గుర్తించి ఆదోనిని జిల్లాగా చేసేందుకు సన్నాహాలను చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల భోగొట్ట. కర్నూలు జిల్లాలోనే ఆదోని రెవెన్యూ, వాణిజ్య వ్యాపార రంగంలో ఎంతో ప్రసిద్ధిగాంచింది. రాష్ట్రంలోనే మొదట మున్సిపాలిటీగా పేర్కొనబడిన ఆదోనిని అన్నివిధాలుగా అభివృద్ధి చేసేందుకు సీఎం జగన్మోహన్‌రెడ్డి అధికారుల నుంచి ఇప్పటికే పలు నివేదికలను తెప్పించుకున్నట్లు ఉన్నతవర్గాల నుంచి అందుతున్న మిగతా 2లో




**కర్నూలు, సూర్య ప్రతినిధి:** ఆర్థిక సహాయం చేస్తూ అన్ని రకాలుగా ఆదుకుంటున్న ముఖ్యమంత్రి జగనన్నకే ఓటేయాలంటూ వార్డుల్లోని వాలంటీర్లు సమావేశాల నిర్వహణకు తెరదీశారు. ఆయా వార్డుల వైసిపి ఇన్‌చార్జిలతో కలిసి మహిళలతో వాలంటీర్లు సమావేశమవుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ సమావేశంలో కీలకంగా మారనున్నాయి. అన్ని వార్డుల్లో ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందుకుంటున్న లబ్దిదారులను సమావేశానికి రమ్మని వాలంటీర్లు కోరుతున్నారు. వైసిపి వార్డు ఇన్‌చార్జి సూచించిన చోట సమావేశం ఏర్పాటు చేస్తునానరు. ఆ సమావేశానికి ప్రధానంగా పొదపు మహిళలు, వ్యక్తిగత ఫించనుదారులు, అమ్మ ఒడి లబ్దిదారులు తదితరులతో వాలంటీర్లు మాట్లాడుతున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మిగతా 2లో

- ఓటర్లకు హిత బోధ చేస్తున్న వాలంటీర్లు
- వైసిపి ఇన్‌ఛార్జీలతో కలిసి సమావేశాలు
- చెప్పింది విని మౌనంగా వెళ్తున్న మహిళలు

## జగనన్నకే
# జై కొట్టాలి..!


వాలంటీర్లు నిర్వహించిన సమావేశానికి హాజరైన మహిళలు

## అప్పులబాధతో
# రైతు ఆత్మహత్య

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ :** అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని పుల్లగుమ్మి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే పుల్లగుమ్మి గ్రామానికి చెందిన చాకలి మధుశేఖర్‌కు ఉన్న ఒక ఎకరాతోపాటు అతని సోదరుడు మధుసూదన్‌కు చెందిన అరఎకర పొలాన్ని కౌలుకు తీసుకొని సాగుచేసుకుంటు ఉండేవాడు. అయితే గత నాలుగు సంవత్సరాల నుండి వేసిన పంటలు సరిగ్గా చేతికి అందకపోగా చేసిన అప్పులు సుమారు రూ.9లక్షల వరకు చేశాడు. దీంతో అప్పులు అప్పులు ఎలా తీర్చాలో తెలియక ఇంటిలో ఎవ్వరు లేని సమయంలో సోమవారం రైతు చాకలి మధుశేఖర్(32) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే మిగతా 2లో

సూర్య

బుధవారం | 06 డిసెంబర్ 2023

# జగనన్నకే జై కొట్టాలి..!

(మొదటిపేజీ తరువాయి)

ఆర్థిక సహాయం మాత్రం ఆపడం లేదని వారు గుర్తు చేస్తున్నారు. ఒకటవ తారీకు వచ్చిందంటే ఇంటికే వచ్చి ఫించను అందజేస్తున్నామని, పొదుపు మహిళలకు బ్యాంకుల నుంచి రుణాల మంజూరుతో పాటు ఇతర ఆర్థిక సహాయం కూడా వారికి అందిస్తున్నామని పేర్కొంటున్నారు. అలాగే చెప్పిన సమయానికి అమ్మ ఒడి పథకంలో తల్లుల ఖాతాలో డబ్బులు జమ అవుతున్న విషయం అందరూ గుర్తుంచుకోవాలని సూచిస్తున్నారు. ఇవే కాకుండా రైతులకు, ఆటో డ్రైవర్లకు, కుల వృత్తిదారులకు, ఉన్నత విద్యనభ్యసిస్తున్న వారికి అనేక పథకాలు అమలు చేస్తున్నారని ఏకరువు పెడుతున్నారు. ఇంత చేస్తున్న జగనన్నకే రానున్న ఎన్నికల్లో అందరూ జై కొట్టాలని సూచిస్తున్నారు. అయితే సుమారు గంట పాటు జరుగుతున్న సమావేశంలో వాలంటీర్లు, వైసిపి ఇన్‌చార్జిలు మాట్లాడిన తరువాత కొందరు మహిళలు చెత్తపన్ను, వీధుల్లో రహదారుల సమస్యలు వంటి వాటిపై ప్రశ్నలు వేస్తున్నారు. వారి ప్రశ్నలకు వాలంటీర్లు సమాధానమిస్తూ చెత్త పన్ను రాష్ట్ర స్థాయి సమస్య అని పేర్కొంటు రహదారుల నిర్మాణానికి నిధుల కొరత కారణమని పేర్కొంటున్నారని మహిళలు వెల్లడిస్తున్నారు. ఈ సారి అధికారంలోకి వస్తే ప్రస్తుతం ఇస్తున్న ఆర్థిక సహాయం మొత్తం పెరుగుతుందని అదే విధంగా రహదారులు ఇతర అభివృద్ధి పనులు చేపడతారని సమాధానం ఇచ్చారని మహిళలు పేర్కొంటున్నారు. కొంత మంది చెత్తపన్ను రూపంలో తాము ఎంత ఇచ్చింది లెక్కలు చెప్తే వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిపారు. అత్యధిక మంది మహిళలు మౌనంగా బయటకు వచ్చారని స్పష్టమవుతోంది. మొత్తం మీద వార్డు వాలంటీర్లు వైసిపి ఎన్నికల ప్రచారకులుగా పూర్తి స్థాయి రూపాంతరం చెందుతున్నారని ప్రతిపక్ష పార్టీలు మండిపడుతున్నాయి. ప్రభుత్వ ఖజానా నుంచి వాలంటీర్లకు పారితోషికం ఇస్తున్నందున వారిని పార్టీ కోసం పని చేయించుకోకూడదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాలంటీర్లు ఓటర్లను బెదిరించే కార్యక్రమానికి తెరదీశారని భగ్గుమంటున్నారు. కాగా వాలంటీర్ల సమావేశాలు అనధికారికంగా నిర్వహిస్తున్నారని తెలుస్తోంది. కోర్టుల్లో కేసులు వేస్తారని వైసిపి ఆలోచించి అనధికార సమావేశాలు నిర్వహిస్తున్నారని చర్చించుకుంటున్నారు. ఇప్పటికే జగనన్న రాష్ట్రానికి మరో మారు ఎందుకు ముఖ్యమంత్రి కావాలంటే అనే కార్యక్రమంలో అధికారులు పాల్గొంటున్నారని కోర్టులో కేసు వేసిన విషయం విదితమే. దాంతో వాలంటీర్లతో వార్డులో సమావేశం నిర్వహించి పార్టీకి బలం చేకూర్చాలన్న రాష్ట్ర స్థాయి నాయకుల సూచనతో ఈ సమావేశాలు నిర్వహిస్తున్నారని తెలుస్తోంది.



ధాన్యాన్ని ఆరబోస్తున్న రైతులు

## రైతన్నలను ముంచుతున్న మిచౌంగ్ తుఫాన్

(మొదటిపేజీ తరువాయి)

పడుతుండడంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతూ ధాన్యానికి తారుపళ్ళను కప్పారు. చినుకులు తగ్గుముఖం పట్టిన తరవాత ధాన్యాన్ని ఆరబోశారు. రావాలన్న సమయంలో రాని వర్షం వద్దనప్పుడు వచ్చి మాకు అపార నష్టం కలిస్తుందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మిరప రైతుల పరిస్థితి కూడా ఇలాగే తయారైయింది. ప్రభుత్వం, ప్రభుత్వాధికారులు వెంటనే స్పందించి రైతన్నలను ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతున్నారు.

## అప్పులబాధతో రైతు ఆత్మహత్య

(మొదటిపేజీ తరువాయి)

భార్య చాకలి లక్ష్మిదేవి కూలి పనులకు వెళ్ళి తిరిగి ఇంటికి వచ్చి చూడగా ఇంటిలో ఉరివేసుకొని మృతి చెందినట్లు భార్య పేర్కొంది. హుటాహుటీన మృతదేహాన్ని వెల్దుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించినట్లు బార్య, కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం భార్య చాకలి లక్ష్మిదేవి వెల్దుర్తి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య చాకలి లక్ష్మిదేవి, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

### కుల, మతాలకతీతంగా
## పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు

**పత్తికొండ టౌన్, మేజర్‌న్యూస్ :** కులమతాలకతీతంగా పేద ప్రజలందరికి సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని మాజీ ఎంపిపి నాగరత్నమ్మ, ఎంపిపి నారాయణదాసు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పట్టణంలోని సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమం మండల కన్వీనర్ కారం నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేద కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చేశాడన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు పథకాలను అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు కొమ్ము దీపిక, మాజీ సర్పంచు సోమశేఖర్, హుసేన్, పాల బాష, సర్పంచు రంగనాయక్, సచివాలయ కన్వీనర్లు, ఈఓఆర్‌డి సులోచన, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఇక జిల్లాగా ఆదోని?

(మొదటిపేజీ తరువాయి)

సమాచారం. అయితే ఆదోనిని జిల్లాగా ప్రకటించాలంటే అనంతపురం జిల్లాలో ఉన్న గుంతకల్లును కర్నూలు జిల్లాలోకి కలుపుకుని గుంతకల్లును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసి పత్తికొండ, ఆలూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాలను కలుపుకుని ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. కర్నూలు జిల్లా పడమట ప్రాంతమైన ఆదోని డివిజన్‌ను జిల్లాగా ఏర్పాటు చేసేందుకు సీఎం జగన్ ఇప్పటికే పలు ముఖ్యమైన కారణాలను ఆయన అన్వేషించారు. ఇందులో భాగంగా ఆలూరు నియోజకవర్గం హాలహర్వి, చిప్పగిరి, హోళగుంద.. మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం, కోసిగిలాంటి ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రమైన కర్నూలుకు ప్రయాణించాలంటే సుమారు 150 కిలోమీటర్లు ప్రయాణం చేయవలసివస్తుందని గుర్తించారు. అలాగే త్రాగునీరు, సాగునీరు పెద్దగా ఇక్కడ లేకపోవడం పరిశ్రమలు ఉపాధి కరువులాంటి సమస్యలను ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలుగా గుర్తించి అభివృద్ధి వైపు అడుగులు వేయాలని ఆయన సంకల్పించారు. ఇందుకు తోడు ఈ ప్రాంతాలలో ఉపాధి కొరకు పరిశ్రమలు లేకపోవడం, వలసలు అధికంగా ఉండటం, కనీస రవాణా సౌకర్యాలు కూడా లేకపోవడంలాంటివి తదితర అంశాలపై సీఎం దృష్టి సారించారు. వీటితోపాటు ఈ పరిసర ప్రాంత ప్రజలందరూ కూడా వ్యవసాయానికి కురిసే వర్షాలపైనే రైతన్నలు ఆధారపడవలసి వస్తున్న దుస్థితిని గ్రహించారు. పశ్చిమ ప్రాంత ప్రజల కోసం ఆదోనిని జిల్లాగా ఏర్పాటు చేస్తే జిల్లా కేంద్రానికి ప్రభుత్వం నుంచి తగిన నిధులు రావడంతో ఇక్కడ ప్రాంత ప్రజలకు పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు, త్రాగు, సాగునీటి అవసరాలులాంటి వాటితో పాటు అభివృద్ధి వికేంద్రీకరణ జరిగేందుకు మార్గం సగుమం అవుతుందని ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు సమాచారం. ఏది ఏమైన జిల్లాగా ప్రకటిస్తే వెనుకబడ్డ ప్రాంతమైన ఆదోని డివిజన్ కూడా అభివృద్ధి జరుగుందన్న ఆశాభావం ఇక్కడి ప్రజలలో వ్యక్తమవుతుంది.

## సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సిద్ధం కావాలి

(మొదటిపేజీ తరువాయి)

మొదలు పెట్టాల్సి ఉంటుందన్నారు. నోడల్ అధికారులకు కేటాయించిన విధుల గురించి అవగాహన పెంపొందించుకొని గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈసారి ఎలాంటి తప్పిదాలు జరుగకుండా జాగ్రత్త పడాలన్నారు. ముఖ్యంగా వారు పనిచేస్తున్న నియోజకవర్గంలో లేదా స్వంత నియోజకవర్గంలో నియకమించకూడదన్నారు. ట్రైనింగ్ మేనేజ్‌మెంట్‌కు పరిశ్రమల శాఖ జోనల్ మేనేజర్, జిల్లా పరిషత్ సీఈవోలను నియమించినట్లు తెలిపారు. నియోజకవర్గ హెడ్‌క్వార్ట్‌లో ఎక్కువ సామర్థ్యం కూడిన శిక్షణ కేంద్రాలను ఐడెంటిఫై చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకాంర ఏ ఏ కేటగిరిలకు వాహనాలు కేటాయించాలో చూసుకొని ఆ మేరకు వాహనాలను ప్రొక్యూర్ చేసుకోవాలన్నారు. కంప్యూటరైజేషన్, సైబర్ సెక్యూరిటీ, ఐటీకి సంబంధించి మైన్స్ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌ను నోడల్ అధికారులుగా నియమించామన్నారు. ఎన్నికల సంఘం రూపొందించే సాఫ్ట్‌వేర్‌లపై శిక్షణ, డిజిటల్ రూట్‌ప్లాన్స్ తదితర అంశాలపై చర్యలు తీసుకోవాలన్నారు. మీడియాకు సమాచారం అందజేసే అంశాలతోపాటు ఎంసీఎంసీ నిర్వహణ చేసేందుకు సమాచార శాఖ ఉపసంచాలకులను నోడల్ అధికారులుగా నియమించామన్నారు. జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ మాట్లాడుతూ కంప్యూటరైజేషన్, సైబర్ సెక్యూరిటీ, ఐటీ నోడల్ అధికారులు అన్ని పోలింగ్ కేంద్రాలకు డిజిటల్ రూట్ మ్యాపింగ్‌కు



హాజరైన అధికారులు

చర్యలు తీసుకోవాలన్నారు. లా అండ్ ఆర్డర్‌కు సంబంధించి ఎలక్షన్ సెల్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. అక్రమంగా మద్యం సరఫరా అంశంపె దృష్టి సారించామని, పల్లె నిద్రలో కార్యక్రమంలో ఫ్యాక్షన్ గ్రామాలు, హని కలిగించే ప్రాంతాలను గుర్తించి డీఎస్పీ ఆధ్వర్యంలో సంబంధిత వ్యక్తులకు కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ముఖ్యమైన గ్రామాల్లో ఎంటీ, ఎగ్జిట్, ముఖ్యమైన చోట్ల సీసీటీవీ కెమెరాల ఏర్పాటు కూడా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో జేసీ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమిషనర్ భార్గవతేజ, అదనపు ఎస్పీ టి.సర్కార్, డీఆర్‌వో మధుసూధన్‌రావు, ఈఆర్‌వోలు, నోడల్ అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, పత్తికొండ ఆర్డీవో రామలక్ష్మి, ఏఈఆర్ఓలు పాల్గొన్నారు.

### తుఫాన్ దెబ్బతో
# వరి రైతాంగం విలవిల



వర్షం ప్రభావం వలన తడిచిన ధాన్యం

(మొదటిపేజీ తరువాయి)

అకాల వర్షాలు రైతాంగానికి తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. గత నెల 9వతేదీన గాలి వాన రావడంతో వరి పంట నేలకొరిగింది. దీంతో బండి ఆత్మకూరు, పార్నపల్లె, రామాపురం, సింగవరం గ్రామాలలో సుమారు 4వేల ఎకరాలలో వరి పంట నేలకొరిగింది. దీంతో అప్పట్లో పంటను కాపాడుకునేందుకు ఎకరాకు రూ.10వేలు వెచ్చించి కూలీల సహాయంతో క్రింద పడిన వరి పంటను కట్టలు కట్టారు. అయితే ప్రభుత్వం నుంచి అధికారులు వచ్చి ఎటువంటి నష్టపరిహారం అంచనా వేయలేదు. దీంతో రైతాంగం అవస్థలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. కాగా గోరుచుట్టుపై రోకటిపోటు అన్న చందంగా ఎన్నో కష్టాలు పడి ధాన్యాన్ని ఇటీవల కల్లాలకు చేర్చారు. అయితే మళ్లీ



వరి రాసులపై పట్టలు కప్పిన దృశ్యం



పెద్ద దేవలాపురం గ్రామంలో కల్లాల్లో ఆరబోసిన ధాన్యం

మీచాంగ్ తుఫాన్ ప్రభావం వలన కురుస్తున్న వర్షాలు రైతాంగంలో తీరని దుఃఖాన్ని మిగిల్చాయి. ప్రస్తుతం కల్లాల్లో వున్న ధాన్యాన్ని కాపాడుకోవడానికి రైతాంగం అవస్థలు పడుతున్నారు. ధాన్యం రాసులపైన పట్టలు కప్పినప్పటికీ వర్షం కారణంగా పట్టలపై నుంచే కాక క్రింది భాగం నుంచి కూడా నీరు చేరి ధాన్యం తడిచిపోయింది. ప్రభుత్వం స్పందించి నష్టపరిహారాన్ని అంచనా వేసి ఆదుకోవాలని రైతాంగం కోరుకుంటున్నారు.

# కరెంటు షాక్ తగిలి కార్మికుడు మృతి

**కోడుమూరు, మేజర్‌న్యూస్ :**
కోడుమూరు పట్టణం చిన్నబోయేగేరికి చెందిన బోయ రామక్రిష్ణ(30) అనే కార్మికుడు మంగళ వారం ముడుమాలగుర్తి గ్రామంలో కరెంటు షాక్ తగిలి మృతిచెందాడు. వివరాల్లోకి వెళితే.. కోడుమూరు పట్టణానికి చెందిన రామక్రిస్ణ, రాజులు సెంట్రింగ్ కార్మికులుగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. మంగళవారం ముడుమాలగుర్తిలోని కురువ చంద్రప్ప ఇంటికి పనివెళ్లారు. ఇంటి పై భాగంలో పనిచేస్తుండగా అక్కడే ఉన్నటువంటి కరెంటు తీగలు తగలడంతో బోయ రామక్రిష్ణ మృతిచెందగా, రాజుకు తీవ్రగాయాలయ్యాయి. రామక్రిష్ణకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ శ్రీనివాసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# పంటల పరిశీలన..



**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని డి.వనిపెంట గ్రామంలోని పంట పొలాలను మంగళవారం మండల వ్యవసాయ శాఖఅధికారి రంగ నేతాజీ పరిశీలించారు. ఈ సందర్భంగా తుఫాను వలన రైతులు నష్టపోకుండా తగు సూచనలు,సలహాలు ఇచ్చారు.వర్షాల వలన పంటలు దెబ్బ తినకుండాతగు హెచ్చరికలు జారీ చేశారు. వాతావరణ శాఖ తుఫాను హెచ్చరికల నేపథ్యంలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకునేందుకుగాను విపులంగా వివరించారు. పంటగింజ గట్టిపడి కోతకు సిద్ధంగా ఉన్న వరిలో సత్వరమే కంబైన్డ్ హార్వెస్టర్ ఉపయోగించి వచ్చిన ధాన్యాన్ని సురక్షిత ప్రాంతంలో వర్షమునకు తడవకుండా ఆరబెట్టుకోవాలన్నారు. తగినన్ని టార్పాలిన్, పాలిథిన్ పట్టాలను పూర్తిస్థాయిలో అందుబాటులో పెట్టుకోవడం, తుఫాను వెలిసిన తర్వాత ధాన్యమును ఆరబెట్టుకునే విధంగా ఉండాలన్నారు.వరి పంట కోసి చేనులో ఉండే పరిస్థితులలో తక్షణమే పనలను కట్టలు కట్టి గూడు గాని కుప్పలుగా గాని పోసి ధాన్యము వర్షము నుండి తడవకుండా కాపాడుకోవాలన్నారు.తడిసిన పనలలో మొలకలు రాకుండా 5 శాతం ఉప్పు ద్రావణం పిచికారి చేయాలని రైతులను కోరారు. ఈయన వెంట వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

## గ్రామ పంచాయతీలో ప్రతి నెల సమావేశం ఏర్పాటు చేసుకోవాలి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** గ్రామాభివృద్ధిలో బాగంగా ప్రతి నెల గ్రామ పంచాయతీ అధికారులు, సర్పంచ్ వార్డు సభ్యులు తప్పని సరిగా సమావేశం ఏర్పాటు చేసుకోవాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఏవోఆర్డి నగేష్ కోరారు.ఓరియన్టేషన్ ప్రొగ్రాం కింద గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం ఎంపీడీవో సమావేశం భవనం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాభివృద్ది కోసం ఏపనులు చేయాలి ఇందుకు నిధులను ఎక్కడి నుంచి తీసుకురావాలి అనేవిషయాలను క్షుణంగా పరిశీలించాలని కోరారు. గ్రామ స్వయం అభివృద్ధి కోసం గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ కృషి చేయాలని కోరారు. ఆయా గ్రామాలలో స్వయం అభివృద్ధి కోసం గ్రామంలో ఉన్న ఆదాయ వనరులను వెతకాలని దాని ద్వార ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాల న్నారు. పంచాయతీలలో సర్పంచ్, కార్యదర్శి, వార్డు సభ్యుల బాధ్యతలను వివరించారు. వారి బాధ్యతలను వారు సక్రమంగా నిర్వహించి గ్రామాభివృద్ధికి తోడ్పడలాని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సతీష్ తాటికొండ వెంకటేశ్వర్లు, బైలుప్పల వెంకటేశ్వర్లు పలు గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో ప్రవీణ్ కుమార్

## ఘనంగా సవదత్తి ఎల్లమ్మదేవి దేవాలయంలో కార్తీక దీపోత్సవం



దీపాలను వెలగిస్తున్న భక్త మహిళలు

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుందలో సవదత్తి యల్లమ్మదేవి దేవాలయంలో కార్తీక మాస దీపోత్సవ కార్యాక్రమం ఘనంగా నిర్వహించారు.దేవాలయంలో దేవికి ప్రత్యేకంగా పూజలు చేసి భక్త మహిళలు దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ ఆకృతిలో ఏర్పాటు చేసిన దీపాలను భక్తిశ్రద్ధలతో వెలగించారు.దీపాల కాంతులతో శోభిల్లింది.వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైఎస్సార్సిపి మండల అధ్యక్షులు భీమ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని సూగూరు గ్రామంలో ఏపి వై నీడ్స్ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం ద్వారా అందించిన పథకాలకు సంబంధించి వేల్ఫేర్ డిస్ప్లే బోర్డును ఎంపిడిఓ మణిమంజిరితో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదలందరికి అర్హతనే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. స్థానిక సమస్యలను పరిష్కరించడంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరులు ముందుంటారన్నారు. గ్రామంలో రూ.26కోట్ల 51లక్షల 84వేలను ఖర్చు చేసిందన్నారు. సచివాలయ సిబ్బంది, వైఎస్సార్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న మండల అధ్యక్షులు

## ఉపాధ్యాయుల సమస్యల పై ప్రభుత్వము తక్షణమే స్పందించాలి..ఏపీటీఎఫ్

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ఉపాధ్యాయుల, ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పైన ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కరించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నగిరి. శ్రీనివాసులు, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కె. సాంబశివుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారంస్థానికఏపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ నాలుగున్నరసంవత్సరాలుగారాష్ట్రంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లు అనేక విధాలుగా ఇబ్బందులుపడుతున్నారని వారు తెలిపారు. ముఖ్యంగాభవిష్యత్అవసరాల కోసం తాము దాచుకున్న భవిష్యత్తు నిధి మరియు ఎపిజిఎల్ఐ నగదును ప్రభుత్వము తన అవసరాలకు వాడుకోవడము దుర్మార్గమైన విధానమని వారు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు తమ అత్యవసరాల కోసము అప్లై చేసుకున్న ప్రావిడెంట్ ఫండ్ లోన్లు, ఏపీ జిఎల్ఐ లోన్లు, చివరి క్లెయిమ్స్ అలాగే ఆర్జిత సెలవుల నగదు, కరువు భత్య ము బకాయిలు ,11వ పిఆర్సి బకాయిలు అన్ని కలిపి దాదాపు 30వేలకోట్ల రూపాయ లు పెండింగ్‌లో ఉన్నాయని, ఇవి ఎప్పుడు చెల్లిస్తారని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని పెండింగ్‌బకాయిలను తక్షణమే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకిఎదురైన ఫలితాలే ఆంధ్రప్రదేశ్‌లో కూడా పునరావృత్తమవుతాయని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి నెల ఒకటోతేదీన జీతాలు చెల్లించిన పరిస్థితి లేదని, ఈనెల 5వ తేదీ వచ్చిన జీతాలు చెల్లించలేదని ఎప్పుడు వస్తాయో కూడా తెలియని పరిస్థితి ఏర్పడిందని, బ్యాంకుల్లో వ్యక్తిగత రుణాలు, గృహ నిర్మాణం రుణాల కంతులు సకాలంలో చెల్లించకపోవడం వల్ల బ్యాంకు వారు అపరాధ రుసుములు వసూలు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు మల్లెల పుల్లయ్య, ఆవుల మునిస్వామి, ఎం. పవన్ కుమార్, మానపాటి రవి, నగిరి వెంకటేశ్వర్లు, రమణ యాదవ్, రొడ్డ జయరాం గోపాలరావు మద్దిలేటి ఎం.నరసింహులు, జి.పి. గురువయ్య, ఎం. ప్రతాపరెడ్డి, జై. వై. కృష్ణ మూర్తి, నాగశేషులు, కె. వెంకటరామిరెడ్డి, గోవర్ధన్, విజయ రమేష్, పలుకూరి రమణ, మల్లికార్జునయ్య, కాశీం, రాంపుల్లారెడ్డి, బాల వెంకటేశ్వర్లు, ఖలీల్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



ఏపీటీఎఫ్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కె. సాంబశివుడు

# హత్యావెనుక అక్రమ సంబంధమేనా..?

**- హత్య కేసు మిస్టరీ వీడినట్లేనా..?**
**- కేసును జయించేందుకు పోలీసులు విశ్వ ప్రయత్నాలు**

**కోసిగి మేజర్ న్యూస్:** కోసిగి గ్రామంలో నాగరాజు అనే యువకుడు హత్య గ్రామంలో సంచలనం రేపింది. తెల్లవారకముందే యువకుడు రక్తపు మరకలలో పడిఉన్న దృశ్యం చూసి గ్రామస్తులు ఆందోళనకు గురయ్యారు. హత్యావెనుక ఏమిజరిగింది..? ఎలా..? ఎలా చంపారో..? ఎందుకు చంపారో..? అక్రమ సంబంధమా..?లేక కక్షసాధింపు చర్య భాగంగా జరిగిందా.. అని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. హత్యజరిగి ఐదురోజులు కావుస్తున్నా.. ఇప్పటివరకు ఎలాంటి ఆచూకీ లభించకపోవడంతో గ్రామంలో పెద్ద చర్చాంశనీయంగా మారింది. అయితే పోలీసులు హత్యకేసును చాలంజ్‌గా తీసుకొని ధర్యాప్తు చేపట్టడం జరిగింది. ఎలాగైనా కేసును పూర్తిచేయాలని పోలీసులు విశ్వప్రయత్నం చేస్తున్నారు. అయితే కోసిగి గ్రామానికి చెందిన కొంతమందిని అదుపులోకి తీసుకొని విచారించినట్లు సమాచారం. అలాగే హంతకుడు కూడా కోసిగి గ్రామానికి చెందిన వ్యక్తి అనే అనుమానంతో పోలీసులు ధర్యాప్తు చేస్తున్నారన్నారు. హత్యకు గల కారణం అక్రమ సంబంధమే ఉండవచ్చునని లేకపోతే అంత కిరాతకంగా ఎందుకు హత్య చేస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏదిఏమైనప్పటికి పోలీసులు హత్యకేసు మిస్టరీని పూర్తిచేసినట్లు కూడా సమాచారం. త్వరలో ముద్దాయిలను అరెస్టుచేసే అకాశాలు కూడా ఉన్నట్లు సమాచారం.



మృతిచెందిన నాగరాజు(ఫైల్‌పోటో)

# మహిళలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని మహిళలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, మహిళలకు పెన్షన్లు పెంచాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ధోని విజయభారతి డిమాండ్ చేశారు. ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం పట్టణంలోని సచివాలయం వద్దర ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా సమైక్య నాయకురాలు లక్ష్మిదేవి అధ్యక్షతన వహిచంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్రిష్ణ, సీపీఐ మండల కార్యదర్శి రాజు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి శేషకుమార్‌లు హాజరయ్యారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విజయభారతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందుకు రూ.3వేలు పింఛన్ ఇస్తామని చెప్పి విస్మరించిందన్నారు. పెరిగిని నిత్యావసర వస్తువులకు అనుగుణంగా వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళల పెన్షన్ రూ.6వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సరోజ, లక్ష్మిదేవి, లలితమ్మ, గంగమ్మ, గోవిందు పాల్గొన్నారు.




ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

# బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

**దొర్నిపాడుమేజర్,న్యూస్:**
5 నుంచి 18 సంవత్సరాల్లోపు పిల్లలందరూ బడిలోనే ఉండాలని తహశీల్దార్ జయప్రసాద్, ఎం.ఈ.వొ రామచంద్రయ్యలు తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన దొర్నిపాడు వెలుగు కార్యాలయం నందు సచివాలయ సిబ్బంది , వాలంటీర్స్, వి.ఆర్.ఒలకు ఎంపీడీవొ సుబ్బారెడ్డి, తహశీల్దార్ జయప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి రామచంద్రయ్య ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5 నుండి 18 సంవత్సరాల పిల్లలకు బడికి వెళ్లకుండా బయట ఉండి పనికి వెలుతుంటే వారందరినీ బడిలోఓకి పంపే కార్యక్రమాన్ని చెప్పడం జరుగుతుందని వారన్నారు. అలాగే డ్రాపౌట్స్‌ను గుర్తించి విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు విద్యార్థి వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది చొరవ చూపాలని వారన్నారు. అలాగే గ్రామాల్లో నిర్వహిస్తున్న జి.ఈ.ఆర్ (గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో) సర్వేను పకడ్బందీగా నిర్వహించారు. ప్రతి ఒక్కరూ బడిబయట ఉన్న పిల్లలందరినీ బడిలో చేర్పించేందుకు తమవంతు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. అలాగే గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ సర్వే 100శాతం పూర్తి చేయాలని వారన్నారు. ఎవరికైనా డ్రాపౌట్స్ పిల్లలకు బయట ఉన్నట్లు గుర్తించి తగిన అధికారులకు సమాచారం అందించి తిరిగి పాఠశాలలో చేర్పించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్, వి.ఆర్.వొలు కలిసికట్టుగా పనిచేసి డ్రాపౌట్స్ లేని మండలంగా కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జయప్రసాద్, ఎంపీడీవొ సుబ్బారెడ్డి, ఎంఈవొ రామచంద్రయ్య, వెలుగు ఎపీఎం బాబు, అన్ని గ్రామాల సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్, వి.ఆర్.వొలు పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్, ఎంపీడీవొ, ఎం.ఈ.వొ

# జనసేనకు రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ



ఇరిగెల బ్రదర్స్ ను సన్మానిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ నియోజకవర్గంలో జనసేన పార్టీకి ప్రజాదరణ పెరుగుతోంది. తాలూకా జనసేన నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి బ్రదర్స్ జనసేన పార్టీని బలోపేతం చేసే దిశగా పాలు కదుపుతున్నారు. వారం రోజుల నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై జనసేనలో చేరుతున్నారు. మంగళవారం చిన్న కందుకూరు గ్రామానికి చెందిన తలారి ప్రభాకర్ ఆధ్వర్యంలో పలువురు జనసేనలో చేరడం జరిగింది. జనసేనలో చేరిన సందర్భంగా ఇరిగెల బ్రదర్స్ ను వారు పూలమాల లతో సత్కరించారు. ఈ సందర్భంగా రాంపుల్లా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా పాలనకు చరమ గీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో తెదేపా జనసే న కూటమి గెలిచేందుకు కృషి శ్రమిస్తామన్నారు.

# సంక్షేమంతోనే పేదల అభివృద్ధి

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన పలు సంక్షేమపథకాలతోనే పేదలు అభివృద్ధి చెందారని పీకలబెట్టా గ్రామ సర్పంచురాలు మూలింటిలక్ష్మి. వైకాపా నాయకులు మూలింటి మూకిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పీకలబెట్టా గ్రామంలో వైఏపినీడ్స్‌జగన్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాలుఫ్లెక్సీని,వైసిపి జెండాను వారు ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలను దృష్టిలో ఉంచుకుని ఏన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అర్హులైన పేదప్రజలను ఆదుకోవడంలో ఆయనకు అయనే సాటి అనే చెప్పక తప్పదు అని వారు చెప్పారు. అలాగే 2024లోజరిగే ఎన్నికల్లో మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి నే గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపసర్పంచి నాగరాజు. పాల్గొన్నారు.


సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం

# గవ్య సిద్ధ వైద్య పట్టా ప్రదానం



అర్హత పత్రాన్ని అందుకుంటున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని విశ్వరూప నగర్ కు చెందిన విమైత్రేయికి పంచగవ్య వైద్య విద్యలో ఉత్తీర్ణత పొందడంతో శ్రీశ్రీ రవిశంకర్ గురూజీ వారి ఆర్ట్ ఆఫ్ లివింగ్ కేంద్ర బెంగళూరులో జరిగిన పంచగవ్య వైద్యుల 11వ మహా సమ్మేళనం( డిసెంబర్ 1,2,3) తేదీలలో జరిగిన సదస్సులో పంచగవ్య విద్యాపీఠం కంచీపురం తమిళనాడు వారు గవ్య సిద్ధ వైద్య అర్హత పత్రాన్ని విద్యాపీఠం ఉపకులపతి చేతుల మీదుగా మైత్రేయికి అందజేశారు. ఈ సందర్భంగా డిస్టింక్షన్ లో ఉత్తీర్ణులైన మైత్రేయకి అభినందనలు తెలియజేశారు. అనంతరం గవ్య సిద్ధ డాక్టర్ మైత్రేయి మాట్లాడుతూ గోమాత నుంచి లభించే పంచగవ్యములతో చేసే పంచగవ్య వైద్య విధానం నేడు సమాజంలో ఎదురవుతున్న పలు రకాల వ్యాధులు ముఖ్యంగా గ్యాస్ ట్రబుల్, కీళ్లనొప్పులవ్యాధులు,కిడ్నీవ్యాధులు, మధుమేహం,అధిక రక్తపోటు వ్యాధులతోపాటు అనేక రోగములను వైద్యంతో సులభంగా తక్కువ ఖర్చుతో నయం చేయవచ్చునని తెలియజేశారు.

# సంగమేశ్వరం వద్ద టూరిజం అభివృద్ధికి స్థల పరిశీలన


సంగమేశ్వరం వద్ద స్థలాన్ని పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ః** సంగమేశ్వరం వద్ద కృష్ణానదికి సమీపంలో పాత సిద్ధేశ్వరం వద్ద టూరిజంను అభివృద్ధి చేసేందుకు స్థలాన్ని పరిశీలించినట్లు జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం సంగమేశ్వరం లోని వేపదారు శివలింగాన్ని దర్శించుకొని క్షేత్రంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి జిల్లా పర్యాటక ఇంచార్జి సత్యనారాయణ, ఆర్డీఓ దాసు, రెవెన్యూ అధికారులు సంగమేశ్వర దేవాలయం సమీపంలో గల కృష్ణానదికి దగ్గరలో ఐకానిక్ బ్రిడ్జి నిర్మించే ప్రాంతంలో టూరిజంను అభివృద్ధి చేసేందుకు అవసరమైన స్థలాన్ని పరిశీలించారు. 167కె జాతీయ రహదారి నిర్మించే ఈ ప్రాంతంలో టూరిజంను అభివృద్ధి చేసేందుకు దాదాపు 10 ఎకరాల స్థలం అవసరం ఉంటుందన్నారు. అందుకోసం పాత సిద్ధేశ్వరం వద్ద గల స్థలాన్ని పరిశీలించారు. రాబోవు కాలంలో ఈ ప్రాంతంలో టూరిజంను అభివృద్ధి చేసేందుకు వీలవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ ప్రాంతంను పరిశీలించడ ం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలోనే ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం, జాతీయ రహదారి మంజూరు కావడంతో సంగమేశ్వరం వద్ద ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం - బీసీ ఇందిరమ్మ

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ అన్నారు. మంగళవారంనాడు బనగానపల్లె పట్టణంలోని కరెంటు ఆఫీసు ఏరియాలో బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో ఆమె పాల్గొని ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అందించబోయే సూపర్ సిక్స్ పథకాలను వారికి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాబోయే 2024 ఎన్నికల్లో బీసీ జనార్ధన్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.


కరపత్రాలు పంపిణీ చేస్తున్న బీసీ ఇందిరమ్మ

# అభివృద్ధికి నిదర్శనం వైఎస్ఆర్ పార్టీ ప్రభుత్వం

**మండల వైకాపా అధ్యక్షులు బోరా మల్లికార్జునరెడ్డి**


కార్యక్రమంలో మాట్లాడుతున్న జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** అభివృద్ధికి నిదర్శనం వైయస్ఆర్ పార్టీ ప్రభుత్వమని, అందుకు ఉదాహరణే ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలేనని మండల వైకాపా అధ్యక్షులు బోరా మల్లికార్జునరెడ్డి అన్నారు. ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ రెడ్డి ఆదేశానుసారం మంగళవారం ప్యాపిలి గ్రామ సచివాలయం-3 నందు మా నమ్మకం నువ్వే జగన్, ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమానిన మండల వైకాపా అధ్యక్షులు బోరా మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, ఏపిసిఐఐఎస్ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి, వ్యవసాయ సలహ మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వరరెడ్డి, ప్యాపిలి ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వరరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బోరెడ్డి రాము, రాజా మురళీ, సిబిల్లి రంగన్న, బషీర్, కొండయ్య, మస్తాన్‌ఖాన్, వెంకట నారాయణలు ముఖ్య అతిధులుగా హజరైయ్యారు. అనంతరం వైకాపా పార్టీ కన్వీనర్లు రంగనాయకులు, జింకల ఆంజనేయుల ఆధ్వర్యంలో సిఎం జగన్ అమలు చేసిన పథకాల ద్వారా ప్రజలు పొందిన లబ్ది గురించి తెలియజేసే సంక్షేమ బోర్డును ప్రారంభించారు. అలాగే గ్రామంలో వైయస్ఆర్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, గృహసారధులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ

**ఆదోని, మేజర్‌న్యూస్ :** ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు పంజరాపోల్ కాలనీలో దీపం పథకం కింద మంజూరైన ఉచిత గ్యాస్ సిలిండర్లు, పొయ్యి, రెగ్యూలేటర్లు అర్హులైన మహిళలకు వెల్లాల బ్రహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు, జెసిఎస్ టౌన్ కన్వీనర్ మధు సూదన్ శర్మ అందజేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, ఎవరికైనా ఇంతవరకు రేషన్ కార్డు, ఆధార్‌కార్డు ద్వారా గ్యాస్ కనెక్షన్ లేకుండా ఉంటారో అటువంటి వారందరూ వాలంటీర్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే తప్పకుంటే ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఉచిత గ్యాస్ కనెక్షన్ ఏర్పాటు చేస్తానన్నారు. ఈ అవకాశాన్ని గ్యాస్ కనెక్షన్ లేని ప్రతి నిరుపేద మహిళ ఉపయోగించుకోవాలని వార్డు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కురువ రవి కుమార్, అబ్రహాం, అగ్గి రాముడు, తిక్కన్న, సులోచనమ్మ, దీపమ్మ, వాలంటీర్లు మునిస్వామి, తిమ్మప్ప వార్డు ప్రజలు పాల్గొన్నారు.


మహిళలకు గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తున్న మధుసూదన్ శర్మ

# భూమాను కలసిన మాజీ మంత్రి ఫరూక్

**- కలసి పని చేద్దామని పిలుపు**
**- కార్యకర్తలతో మాట్లాడి చెబుతానన్న భూమా**


భూమా బ్రహ్మానందరెడ్డితో మాట్లాడుతున్న ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల టీడీపీ ఇన్‌చార్జి, మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ నంద్యాల మాజీ ఇన్‌చార్జి భూమా బ్రహ్మానందరెడ్డిని మంగళవారం రాత్రి మర్యాద పూర్వకంగా కలిశారు. టీడీపీ అధిష్టానం నంద్యాల ఇన్‌చార్జిగా మాజీ మంత్రి ఫరూక్‌ను నియమించిన విషయం పాఠకులకు విధితమే. అప్పటి నుంచి భూమా నంద్యాలలో అందుబాటులో లేరు. మంగళవారం ఆయన నంద్యాలకు చేరుకున్నారు. విషయం తెలుసుకున్న ఫరూక్ ఆయన కార్యాలయానికి వెళ్లి కలిశారు. ఇద్దరు నేతలు గంట సేపు ఏకాంతంగా మాట్లాడుకున్నట్లు తెలుస్తోంది. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కలసి పని చేద్దామని భూమాను మాజీ మంత్రి ఫరూక్ కోరారు. సామాజిక సమీకరణాల్లో భాగంగా అధిష్టానం తనకు అవకాశం కల్పించిందని ఫరూక్ భూమాకు వివరించినట్లు తెలుస్తోంది. కొద్ది రోజుల నుంచి నంద్యాలలో అందుబాబులో లేరని మంగళవారం వచ్చానని కార్యకర్తలతో మాట్లాడి చెబుతానని భూమా ఫరూక్‌కు చెప్పినట్లు తెలుస్తోంది. తెలుగుదేశం పార్టీకి రానున్న ఎన్నికలు ఎంతో కీలకమని ఇద్దరం కలసి పని చేస్తే మంచి ఫలితం ఉంటుందని ఫరూక్ భూమా దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. త్వరలోనే కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి అభిప్రాయాలను తీసుకున్న తర్వాత తమ నిర్ణయం చెబుతామని ఫరూక్‌కు భూమా చెప్పినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది.

# సర్వ నరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీదేవి

**శిరువెళ్ల, మేజర్‌న్యూస్ః**

నంద్యాల-గిద్దలూరు జాతీయ రహదారిలోని అభయారణ్యంలో వెలసిన శ్రీ సర్వ నరసింహ స్వామిని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి మంగళవారం దర్శించుకున్నారు. అనంతరం స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చాలా రోజుల నుండి స్వామివారిని ద ర్శించుకోవాలని, పూజలు నిర్వహి ంచాలని అనుకన్నప్పటికీ గతంలో నెరవేరలేదని ఇపుడు స్వామివారిని దర్శించుకోవడం పూర్వ జన్మ సుకృతమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భూ దేవి, శ్రీదేవి సమేతుడైన లక్ష్మి నరసింహ స్వామికి విశేష పూజలు నిర్వ హించడం జరిగింది. ఆలయ ఈఓ నరసయ్య, ఆలయ కమిటి ప్రధాన అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ఎమ్మెల్యే శ్రీదేవిని పట్టు శాలువాతో సన్మానించి స్వామి తీర్థ ప్రసాదాలను ఆమెకు అందజేశారు.


ఎమ్మెల్యే శ్రీదేవిని తీర్థ ప్రసాదాలు అందిస్తున్న దృశ్యం

# పిల్లలందరూ బడిలో ఉండాలి


మానవహారం ఏర్పాటైన దృశ్యం

**బనగానపల్లెరూరల్,న్యూస్:** 15 సంవత్సరాలలోపు పిల్లలందరూ తప్పనిసరిగా బడిలో ఉండాలంటూ మండల విద్యాశాఖ అధికారిని స్వరూప ఆధ్వర్యంలో మహిళలు ర్యాలీ నిర్వహించి పెట్రోల్‌బంకు కూడలి నందు మానవహారంగా ఏర్పాటయ్యారు. జి.ఈ.ఆర్ సర్వేలో భాగంగా పిల్లలందరూ బడిలో ఉండాలని బడియట ఎవ్వరూ ఉండకూడదని నంద్యాల జిల్లాలో థర్డ్‌పార్టీ వెరిఫికేషన్ ఉంటుందని అందులో భాగంగా వారు నంద్యాలలోని అన్ని మండలాల్లో పర్యవేక్షించి తగిన రిపోర్టును కేంద్ర ప్రభుత్వానికి తెలియజేస్తారని దీనిని ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంఈవొ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈవొ 2 శ్రీనివాసులు, సిఆర్‌ఎంటి శివరాం, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఏపి ప్రభుత్వానికి కేంద్రం మొట్టికాయ

**ఆంధ్రప్రదేశ్ రాజధాని**
**అమరావతేనని ప్రకటించిన**
**కేంద్రం**
**ప్యాపిలి టిడిపి నాయకులు**
**గడ్డం అంకిరెడ్డి హర్షం**


మాట్లాడుతున్న గడ్డం అంకిరెడ్డి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కేంద్రం మొట్టికాయ వేసింది. రాష్ట్ర విభజన అనంతరం నుండి నేటికి ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకపోవడం విచారకరమని, అయితే మంగళవారం కేంద్రం అధికారికంగా అమరావతే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని అని ప్రకటించడం ఎంతో హర్షించతగ్గ విషయమని, దీనిని ప్యాపిలి మండల టిడిపి తరపున స్వాగతిస్తున్నామని టిడిపి సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ కమీషనర్ గడ్డం అంకిరెడ్డి మంగళవారం మేజర్ న్యూస్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికలలో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని నిలిపేందుకు అమరావతిని రాజధానిగా ప్రకటించడం జరిగింది. అయితే 2019 ఎన్నికలలో అధికారంలోకి వచ్చిన వైయస్ఆర్ పార్టీ, ముఖ్యమంత్రిగా వైయస్.జగన్ మోహన్‌రెడ్డి చేతకాని పాలనలో మూడు రాజధానులు అంటూ ప్రజలను మభ్యపెడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు రాజధాని లేని రాష్ట్రంగా సుమారు నాలుగున్నర సంవత్సరకాలం పాటు పాలన చేయడం సిగ్గుచేటన్నారు. కాని కేంద్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని దృష్టిలో ఉంచుకొని ఏపి రాజధాని అమరావతే నని అధికారికంగా ప్రకటించి ఏపి వైయస్ఆర్ పార్టీ ప్రభుత్వానికి మొట్టికాయ వేయడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. అదేవిధంగా కర్నాటక, తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఏ విధంగా మార్పు కోరుకున్నారో అదే మాదిరిగానే రాబోయే 2024 ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా ప్రజలు వైయస్ఆర్ పార్టీని గద్దె దించేందుకు సిద్ధంగా ఉన్నారని, తెలుగుదేశం పార్టీని ప్రజలు ఆశీర్వదించి అధిక సీట్లతో విజయఢంకా మోగించడం తథ్యమన్నారు.

# టిడిపి నాయకుల మాయమాటలు నమ్మవద్దు



**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** ప్రజలు తెలుగుదేశం నాయకుల మాయ మాటలు నమ్మవద్దని చాగలమర్రి మండలాధ్యక్షుడు వీరభద్రుడు , వైసీపీ మండల కన్వీనర్ కుమార్ రెడ్డిలు కోరారు . మంగళవారం మండలంలోని శెట్టివీడు గ్రామంలో ఎంపీడీవో మహబూబ్ దౌలా అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్‌కీ జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామానికి సంబంధించి వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం ఖర్చు చేసిన నిధుల వివరాల పట్టికను, వైయస్సార్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరభద్రుడు, కుమార్‌రెడ్డిలు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ప్రజలకు ఏదేదో హామీలు ఇవ్వటమే తప్ప వాటిని అమలు చేసిన చరిత్ర లేదన్నారు.చంద్రబాబు గ్యారెంటీ షూరిటీ అంటూ తెలుగుదేశం నాయకులు గ్రామాల్లో తిరుగుతున్నారని స్థానిక తెలుగుదేశం నాయకులు ప్రజలకు షూరిటీ గ్యారెంటీ ఇవ్వాలని కోరారు. ఎందుకంటే రైతుల రుణమాఫీ పొదుపు లక్ష్మి మహిళల రుణాల మాఫీ చంద్రబాబు ఎంతవరకు చేశారని దుయ్యబట్టారు.ముఖ్యమంత్రి జగనన్న పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ దాదాపు నెరవేర్చారని వారు కొనియాడారు. తమ ప్రభుత్వంపై తెలుగుదేశం నాయకులు బురద చల్లడం తగదు అన్నారు.వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలోఎలాంటి మేలు జరిగిందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునన్నారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నే తిరిగి ముఖ్యమంత్రి కావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని వారు తెలిపారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల నాని స్థానికంగా ఉంటూ ప్రజా సమస్యలనుఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని వారు ప్రశంసించారు. ఎండనగావాననక ఎమ్మెల్యే గ్రామ గ్రామాలను విస్తృతంగా పర్యటిస్తూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ తక్షణమే పరిష్కరిస్తున్నారన్నారు.గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి, ఎంపీటీసీ సభ్యురాలురాజేశ్వరమ్మ, శెట్టి వీడు వైసిపి ఇంచార్జ్ పెనుగొండ రాధిక, జిల్లా సేవాదల అధ్యక్షు డు గణేష్ రెడ్డి, తోడేండ్లపల్లె సర్పంచ్ గోవిందయ్య , వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు టిఎన్ మహబూబ్ బాషా, లక్ష్మిరెడ్డి, చిన్నపురెడి, చిన్న ఓబులేష్, కార్యదర్శి స్వప్న, సచి వాలయ అధికారులు సిబ్బంది, కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# ముస్లింలకు మాయ మాటలు చెప్పి ముంచిన జగన్

**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** ఎన్నికల సమయంలో ముస్లీంలకు మాయా మాటలు చెప్పి ఓట్లు వేయించుకొని అటు తరువాత ముస్లింను మోసం చేసిన ఘనత ఏపీ సీఎం జగన్కే దక్కుతుందని పట్టణ టీడీపీ అధ్యక్షుడు రమేష్నాయుడు, నూరహమ్మద్, భారతంరహంతుల్లా, ఎస్ఎన్ మాబువలి. పక్రుద్దీన్, మదీనా అన్నారు. మంగళవారం గోనెగండ్లలోని టీడీపీ కార్యాలయం నందు ముస్లిం మైనార్టీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ముస్లింలకు వచ్చే అన్ని పథకాలను రద్దు చేసి తీరని అన్యాయం చేశాడని అన్నారు. చేసిన ఆన్యాయం ను ప్రతి ముస్లింకు తెలియపరచేందుకు గాను ఈనెల 9న ఎమ్మిగనూరులో మచాని సోమప్ప హాల్ నందు సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసమావేశంకు ప్రతి ముస్లిం హజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.


గోనెగండ్ల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

## బడి ఈడు పిల్లలు పాఠశాలలకు వెళ్లేలా చర్యలు తీసుకోండి


మాట్లాడుతున్న కమిషనర్ రమేష్ బాబు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** బడి ఈడు పిల్లలు ప్రతి ఒక్కరూ పాఠశాలలకు వెళ్లేలా అధికారులు చర్యలు తీసుకోవాలని లేబర్ అధికారి మురళీకృష్ణ అన్నారు. పట్టణంలోని ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి కార్యాలయంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పాఠశాలల ప్రధానోపా ధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రాస్ ఎన్రోల్మెంట్ రిజిస్ట్రేషన్‌ను 100% పూర్తి చేయాలని5నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలందరూ బడిలోనే ఉండే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని తెలియజేశారు. ఈ సర్వేను 100% పూర్తిచేయాలని ఇది ఒక సేవగా భావించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రమేష్‌బాబు, ఎంఈఓ శోభా వివేకవతి, శానిటరీ కార్యదర్శి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వేప చెట్టుకు తెల్లద్రావణం

**– కాలజ్ఞాన గ్రంథంలో బ్రహ్మం వ్రాసిన మాట నిజమైంది..**


వేపచెట్టును తిలకించడానికి బారులు తీరిన ప్రజలు

**ఆస్పరి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన ఆస్పరిలోని చొక్కనపల్లి రోడ్డు సమీపంలో మురళీ మోహన్ అనే రైతుకు చెందిన పొలంలో వేప చెట్టుకు తెల్లని ద్రావణం కారుతోంది. మంగళవారం వేపచెట్టుకు తెల్లగా చుక్కలు చుక్కలుగా కారుతున్న దృశ్యాన్ని రోడ్డుపై వెళ్తున్న పలువురు గమనించి కాలనీవాసులకు వివరించారు. కాలజ్ఞాన గ్రంథంలో వేపచెట్టుకు పాలుకారునయ్యా అని బ్రహ్మంగారు వ్రాసిన మాట నిజమైందని చూపరులను ఆశ్చర్యం వ్యక్తం చేశారు. బ్రహ్మంగారి మాట పొల్లు బోలేదని చర్చించుకున్నారు. సంఘటన తెలుసుకొన్న గ్రామస్థులు అధిక సంఖ్యలో తిలకించడానికి బారులు తీరారు.

## ఉపాధిలో అవినీతి అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు


రికార్డులను పరిశీలిస్తున్న పిడి

**పత్తికొండ టౌన్, మేజర్‌న్యూస్ :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న సిబ్బంది అవినీతి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ప్రాజెక్టు డైరెక్టర్ అమర్నాథ్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలోఉపాధి హామీ పథకంలో 16వ విడత సామాజీక తనిఖీ ప్రజావేదికలో మండలంలో 2022-23 సంవత్సరం ఉపాధి హామీ పథకంలో రూ.9కోట్ల 3లక్షల 865లు చేసిన పనులకు సామాజీక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు డైరెక్టర్ పాల్గొని రికార్డులను తనిఖీ చేశారు. అవినీతి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మండలాన్ని కరువు మండలంగా ప్రకటించిందని, కరువు ఏర్పడడంతో ఉపాధి హామీపథకంలో పనులు కల్పించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రజలు వలసలు వెళ్లకుండా పనులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పిడి మాధవి లత, ఏపిడి పద్మావతి, చంద్రశేఖర్, ఆదినారాయణ, ఎంపిడిఓ కవిత, ఏపిఓ వెంకటేశ్వర్లు, ఎస్ఆర్‌పి తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హత వుంటే ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు


పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

**గడివేముల మేజర్‌న్యూస్:** అర్హులైన ప్రతీ ఒక్కరికీ కుల, మత, పార్టీలకు అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేస్తుందని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని ఒండుట్ల గ్రామంలో వైయస్ఆర్‌సీపి పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. సంక్షేమ పథకాలను గురించి తెలుసుకోవడానికి ఏ ఇంటికి వెళ్లినా ప్రజలలో సంతోషం కనపడుతుందన్నారు. గత టీడీపి చంద్రబాబు నాయుడు హయాంలో పేదలను కానీ, రాష్ట్ర అభివృద్ధిని కానీ పట్టించుకోలేదని అన్నారు. సీఎంగా జగన్ అధికారంలోకి వచ్చిన నాటినుంచి పేదల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి రెండు కళ్లుగా నిరంతరం పాటు పడుతూనే ఉన్నారన్నారు. జగన్ మోహన్ రెడ్డి నాలుగున్నర ఏళ్లపాటు అందించిన పాలన, గతంలో చంద్రబాబు సాగించిన పాలనకు వ్యత్యాసాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఎంపీపి నాగ మద్దమ్మ, జడ్‌పిటిసి ఆర్‌బి చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ నాయకులు రవీంద్రా రెడ్డి, వైసీపి నాయకులు అనిల్‌కుమార్ రెడ్డి, మేఘనాథ్‌రెడ్డి, రామ లింగేశ్వర రెడ్డి, కాలు నాయక్, దుర్వేశి రమేష్, కరిమద్దెల పుల్లయ్య, కొర్రపోలూరు సుబ్బారెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్య సంరక్షణ కార్డుతో మెరుగైన వైద్యం


ఆరోగ్య కార్డు అందజేస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** ఆరోగ్య సంరక్షణ కార్డు కలిగిన ప్రజలు కార్పొరేట్ హాస్పిటల్‌లో రూ.5లక్షల వరకు ఉచిత వైద్యం పొందవచ్చుని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి బి.రామగిడ్డయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కె.మార్కాపురం ఆరోగ్య ప్రాథమిక కేంద్రంలో నిర్వహిస్తున్న వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు ఆరోగ్య సంరక్షణ కార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయన్నారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్యసిబ్బంది, ఆశా, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## బాలభారతి విద్యార్థులకు బంగారు, కాంస్య పతకాలు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** బాల భారతి విద్యార్థులు రెండు బంగారు పతకాలు, నాలుగు కాంస్య పతకాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. షిరిడీలో నిర్వహించిన రోప్‌జంప్ జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థులు ఈ ఘనత సాధించినట్లు తెలిపారు. ఈ మేరకు మంగళవారం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రంలో పొదుపు మహిళా ఐక్య సంఘం అధ్యక్షురాలు విజయభారతమ్మ, కమిటీ సభ్యులు, పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

## తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలి


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఏపీ రైతు సంఘం నాయకులు నాగన్న, మధుసూధన్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రమైన ఓర్వకల్లు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ శివప్రసాద్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరువుతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వెంటనే రైతులను ఆదుకునేందుకు ఎకరాకు రూ.50వేల నష్టపరిహారం అందించాలన్నారు. రైతులు పంట రుణాలు మాఫీ చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద కూలీలకు రూ.600లు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మునిస్వామి, మాసూంబాష, బషీర్, రామాంజనేయులు, వెంకటేశ్వర్లు, చిన్నమద్దయ్య, ఆకుల మధు పాల్గొన్నారు.

## కరువు సహాయక చర్యలు చేపట్టండి

**కోసిగి, మేజర్‌న్యూస్:** నష్టపోయిన రైతులకు వెంటనే కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం నాయకులు వీరేష్, రాముడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోసిగి మండలంలో కరువు మండలంగా ప్రకటించడం జరిగిందన్నారు. అయితే ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని వారు ఆరోపించారు. లక్షలాది రూపాయలు అప్పుచేసుకొని పూర్తిగా నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేలు నష్టపరి హారాన్ని అందజేయాలన్నారు. వాటితోపాటు వలసల నివారణకు పంటభీమా, పశువులకు పశుగ్రాసం, ఋణమాఫీలు, ఉపాధి వేతనాలు పెంచాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నాచేపట్టి డిమాండ్‌తో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ రుద్రగౌడుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కడదొడ్డి నాగేంద్ర, చింతకుంట, నరసింహులు, చిన్నారెడ్డి, చిన్నకోసిగయ్య, గోపాల్, వీరారెడ్డి పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ సేవలను మరింత పటిష్టం చేయాలి

### – జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వి.వెంకటరంగారెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న సూపరింటెండెంట్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఆరోగ్యశ్రీ సేవలను మరింత పటిష్టం చేయాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వి.వెంకటరంగారెడ్డి అన్నారు. మంగళవారం జీజీహెచ్‌లోని ధన్వంతరి హాల్‌లో వివిధ విభాగాల హెచ్‌ఓడీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గైనిక్ డిపార్ట్‌మెంట్‌లో సేవలు ఇంప్రూవ్‌మెంట్ చేయాలన్నారు. రోగుల అవసరాలను బట్టి స్కానింగ్ చేయాలన్నారు. ఆసుపత్రిలోని హౌస్ సర్జన్, పీజీ, ఎస్ఆర్‌లను అటెండెన్స్ రిజిస్టర్‌ను ప్రాపర్‌గా మెయింటైన్ చేయాలన్నారు. ఈ సమావేశంలో కేఎంసీ ప్రిన్సిపాల్ సుధాకర్, డాక్టర్లు ప్రభాకర్‌రెడ్డి, హరిచరణ్, వెంకటేశ్వరరావు, హేమనళిని, శ్రీనివాసులు, సీతారామయ్య, లక్ష్మీభాయ్, రాధారాణి, వెంకటరమణ, శివబాలనగాంజన్ పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన ఆటల పోటీలు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** స్థానిక ఈయస్‌సి గవర్నమెంట్ కళాశాల యందు మంగళవారం ఉమ్మడి కర్నూలు మరియు నంద్యాల జిల్లా పాలిటెక్నిక్ బాలురు మరియు బాలికల పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఉమ్మడి కర్నూలు మరియు నంద్యాల జిల్లాల నుంచి 11 పాలిటెక్నిక్ కళాశాలలు వివిధ పోటీలలో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీపనగండ్ల రాముడు, డిప్యూటి సీఈఓ, ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటి విజయవాడ మరియు ఏ.లక్ష్మణ స్వామి, జేఎస్‌డబ్ల్యూ సిమెంట్ వారు నంద్యాలకు విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల మానసిక మరియు శారీరక వికాసానికి తోడ్పడుతాయని తెలిపారు. వివిధ కళాశాలల నుండి వచ్చిన క్రీడాకారులు గేమ్స్ మరియు స్పోర్ట్స్‌లలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ వివిఎస్‌విసిహెచ్ శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ ఇటువంటి పోటీలు విద్యార్థుల సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి మరియు శారీర ధారుడ్యానికి ఉపయోగపడుతుందని విద్యార్థులను ప్రోత్సహించారు. అంతేగాక పోటీలు సజావుగా జరగడానికి వాతావరణం సహకరించినందుకు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## తప్పెట కళాకారుల సమస్యలను పరిష్కరిస్తా : ఎమ్మెల్యే


తప్పెట కళాకారుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా రవి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్:** తప్పెట కళాకారుల సమస్యల పరిష్కారానికి మీ బిడ్డలా నేనున్నానని నా ఇంటి తలుపు తట్టవచ్చుని ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల పట్టణం ప్రథమ నందీశ్వర స్వామి దేవస్థానంలో డా.వైయస్ఆర్ కళ్యాణ మండపంలో ఆది అరుందతీ తప్పెట కళాకారుల అభినందన కార్యక్రమం బాయికాటి ప్రహ్లాద్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిరెడ్డి, ఏపీపీఎస్సీ మాజీ చైర్మన్ డా.నౌమాన్, ఏపీ ఎస్సీడీసీఎల్ డైరెక్టర్ డా.శశికళ రెడ్డి హాజరయ్యారు. ఆది తప్పెట కళాకారులకు భవనానికి స్థలం కేటాయించిన సందర్భంగా అభినందన సభ ఏర్పాటు చేశారు. తప్పెట కళాకారులకు శిల్పా కుటుంబంతో అనుబంధం మరచిపోలేనిదని, శిల్పా కుటుంబం మీ కుటుంబమేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి మాట్లాడుతూ తప్పెట కళాకారులతో మనిషికి విడదీయలేని అనుబంధం ఉందని శుభమైనా, అశుభ కార్యక్రమమైనా తప్పెట కళాకారులు లేనిదే జరుగదన్నారు. తప్పెట కళాకారులు ఏకతాటిపై ఒక వేదికపైకి రావడం సంతోషంగా ఉందన్నారు. వృత్తిని కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఉందని, వైయస్ఆర్‌సీపి ప్రభుత్వంలో కళాకారులకు రూ.3వేల పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతివారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి చిన్న సహాయాన్ని గుర్తుంచుకునే మంచి మనస్తత్వం ఉన్న తప్పెట కళాకారులను అభినందిస్తున్నా మన్నారు. నాడు శిల్పా మోహన్‌రెడ్డి తప్పెట కళాకారులకు తప్పెట్లను ఇచ్చారని గుర్తుచేశారు. భవిష్యత్తులో తప్పెట కళాకారుల అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆది అరుందతీ తప్పెట కళాకారుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గుడి దారిని కాపాడండి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** దేవాలయానికి సంబంధించిన భూములు అనేక చోట్ల ఆక్రమిస్తున్నారని, అడ్డుకట్ట వేయాలని అధికారులను కోరినా వారు స్పందించకపోడం బాధకరమని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళా ఐక్యవేదిక కర్నూలు నగర అధ్యక్షురాలు మీసాల సుమలత అన్నారు. మంగళవారం నగరంలోని మునిసపల్ కార్యాలయం ఎదుల గుడి స్థలాలను కాపాడాలని కోరుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 48వవార్డు రోజా వీధిలో వెలసిన సుంకులమ్మ దేవాలయానికి సంబంధించిన దారి స్థలం ఆక్రమిస్తున్నారని చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సుంకులమ్మ, శేషమ్మ, పీటర్, బోయ నాగన్న, రాముడు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న దృశ్యం


ప్రజలతో మాట్లాడుతున్న వైసీపీ నాయకులు

## నన్నూరులో వై ఏపీ నీడ్స్ జగన్

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పూడిచెర్ల గ్రామంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వైసీపీ మండల అధ్యక్షుడు శ్రీచెన్నారెడ్డి, ఎంపీపీ కోటకొండ తిప్పన్న, జేసీఎస్ మండల కన్వీనర్ లోటరీ బాష హాజరయ్యారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. మరోసారి సీఎంగా వైఎస్ జగన్‌ను గెలిపించుకుందామని కోరారు. ఈ కార్యక్రమంలో కేతరవం సర్పంచ్ బోయ గోవర్ధన్, వైసీపీ నాయకులు పూడిచెర్ల మహేష్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్లు రాజమ్మ, సోమశేఖర్, కేతవరం క్రిష్ణ, కేతవరం వెంకటేశ్వర్లుపాల్గొన్నారు.

### అయ్యప్పస్వామి దేవాలయం నిర్మాణానికి

## రూ.రెండు లక్షల విరాళం


అయ్యప్పస్వామి దేవాలయంనకు రూ.2లక్షలు అందిస్తున్న అంజి కుటుంబసభ్యులు

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** ఆలూరు పట్టణంలో జల కంఠేశ్వర స్వామి దేవాలయం సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణం కు జర్నలిస్టు అంజి కుటుంబ సభ్యులు సుశీలమ్మ,శ్వేత, హర్షవర్ధన్, మోక్షితలు రెండు లక్షల నూట పదహారు రూపాయలు ఆలయ కమిటీ చైర్మన్ వైకుంఠం మల్లికార్జున స్వామికి అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దక్షిణ భారత దేశంలో తిరుపతి తర్వాత అంత భక్తులు ఉన్న దేవుడు అయ్యప్ప స్వామి అని సకల జనుల కష్టాలను, పాపాలను పోగొట్టే దేవుడు అయ్యప్ప స్వామి అని వారు కొనియాడారు.ఆలూరు లో చాలా మంది భక్తులు అయ్యప్ప స్వామి మాల దరిస్తారని వారికి సేవ చేయడానికి కోటి రూపాయలకు పైగా అంచనాతో నిర్మాణం చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జర్నలిస్ట్ అంజి కుటుంబ సభ్యులు ఉదారంగా స్వామి వారికి ఇంత పెద్ద మొత్తంలో విరాళం అందించడం గర్వకారణమని అన్నారు.దేవుడు వారి కుటుంబానికి అండగా ఉండాలని వారు కోరారు. కార్యక్రమంలో గురుస్వామి నాగరాజు, కిట్టు, రాముయాదవ్, సూరి, వెంకీ, రాజులు పాల్గొన్నారు.

## తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

### – ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించిన రైతులు


నిరసన తెలుపుతున్న రైతులు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదెటు రైతులు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. దీక్షలో పాల్గొనేందుకు వచ్చిన రైతులు, సీపీఐ నాయకులు మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న సర్వసభ్య సమావేశాన్ని అడ్డుకునేందుకు ఎంపీడీవో కార్యాలయానికి చేరుకొని ముట్టడించారు. దీంతో తుగ్గలి, జొన్నగిరి, మద్దికెర ఎస్ఐలు మల్లికార్జున, రామాంజనేయులు, రిజ్వాన్‌బాషలతోపాటు పోలీసులు రైతులను కార్యాలయంలోకి వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో కొద్దిసేపు కార్యాలయం వద్ద ఉద్రిక్తత, గందరగోళ పరిస్థితి నెలకొంది. కరువు మండలంగా ప్రకటిచంఆనలి కోరుతూ రైతులు నినాదాలు చేశారు. ఎస్ఐలు మల్లికార్జున, రామాంజనేయులు, సీపీఐ నాయకులతో చర్చించి నబిరసూల్, రోళ్ళపాడు వెంకటేష్, శ్రీరాములునును సర్వసభ్య సమావేంలోకి తీసుకెళ్లారు. మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని తీర్మానం చేసి కలెక్టర్‌కు పంపుతామని ప్రజాప్రతినిధులు హామీ ఇవ్వడంతో సమస్య సద్దుమణిగింది. అనంతరం తహసీల్దార్ రవి, వ్యవసాయాధికారి పవన్‌కుమార్, వైసీపీ నాయకులు రామచంద్రారెడ్డి, జగన్నాథరెడ్డి, తుగ్గలి మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, జిట్టా నగేష్, హనుమంతులు రిలే నిరాహార దీక్ష శిబిరం వద్దకు వెళ్లి దీక్షలను విరమింపజేశారు.

# అసైన్‌మెంట్ వ్యవసాయ భూమి పట్టాలు పంపిణీ

## పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** రైతుల సంక్షేమ పార్టీ లక్ష్యమని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. అసైన్మెంట్ కమిటీ ద్వారా భూ పంపిణీ కార్యక్రమం తహసీల్దార్ రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం తాహసిల్దార్ రమేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి భూ పంపిణీ కార్యక్రమం భాగంగా మంగళవారం అసైన్మెంట్ కమిటీ ద్వారా సాగులు చేసుకున్నటువంటి రైతులకు పూర్తి హక్కు కల్పించడం కోసం వారికి చట్టబద్ధమైన సౌకర్యం కల్పిస్తున్నామని తాసిల్దార్ రమేష్ బాబు తెలియజేశారు. ఈ క్రింది విధంగా ఉలిందకొండ 91 మందికి 103.74 సెంట్లు మరియు బస్తిపాడు 45. మందికి 37.02 సెంట్లు మరియు తడకనపల్లె గ్రామానికి సంబంధించి 23 మందికి 27.02 సెంట్లు బి పట్టాలను కమిటీ ఆధ్వర్యంలో పంపిణీ చేశామని తెలియజేశారు. డి పట్టాలను పేద ప్రజల నుండి తక్కువకు తీసుకుంటున్నారని ప్రభుత్వం వారు నష్టపోకుండా ఉండడానికి 20 సంవత్సరముల తర్వాత వాటిని అమ్ముకునే హక్కు కల్పించారని ప్రజలకు తెలియజేశారు వాటిని రిజిస్ట్రేషన్ ద్వారా కల్పించామని తెలియజేశారు. ఇప్పుడు ఇచ్చినటువంటి పట్టాలలో ఎటువంటి అభ్యంతరాలు లేకుండా డి పట్టాలోనే ఖాతా నెంబరు ఇచ్చారని ఎమ్మార్వో రికార్డులను పేరు నమోదు చేయబడి ఉంటుందని ప్రజలకు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలే మా



పార్టీకి ముఖ్యమని పేద ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేసేందుకే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భూ పంపిణీ కార్యక్రమంలో పేద ప్రజలకు డీ పట్టాలు ఇచ్చే విధంగా అసైన్ మేంట్ కమిటీ ద్వారా 130 మందికి డి పట్టాలను పంపిణీ చేశామని ఎమ్మెల్యే చేశారు.
రైతులను ఆదుకున్నందుకే మా ప్రభుత్వం ముందు ముందు ఉంటుందని ఆయన ప్రజలకు తెలియజేశారు. రైతులు ఇబ్బంది పడకుండా ఉండేందుకే డి పట్టాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా 20 సంవత్సరాల తర్వాత వాటిని రైతుల అమ్ముకునే విధంగా చేశామని ప్రజలకు తెలియజేశారు. భూమిని పోగొట్టుకుంటే మళ్లీ కొనలేమని వాటిని కాపాడుకోవాలని ఎమ్మెల్యే తెలియజేశారు. తర్వాత కమిటీలో ఉలిందకొండ మరియు కొన్ని గ్రామాలలో కొంతమంది సాగులో ఉన్నారని వారికి పట్టాలు పంపిణీ చేయాలని ఎమ్మార్వోకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణమూర్తి , బస్తిపాడు రమణారెడ్డి, ఉలిందకొండ రమణారెడ్డి, కార్పొరేటర్ లక్ష్మీకాంత్ రెడ్డి, మార్కాపురం సర్పంచ్ మద్దిలేటి, హనుమంత్ రెడ్డి, వుడిందకొండ సర్పంచ్ సుంకులమ్మ, వీఆర్వోలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలు బడిలోనే తప్పనిసరిగా ఉండాలి : తహశీల్దార్



సమావేశంలో మాట్లాడుతున్న తాహశీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి

**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** బడి ఈడు పిల్లలు బడిలోనే తప్పనిసరిగా ఉండాలని తహశీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం బేతంచర్ల పట్టణంలోని అమ్మవారి శాలలో మండల విద్యాధికారి జి.సోమశేఖర్ ఆధ్వర్యంలో విద్యాశాఖ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి హాజరైన మండల తహశీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ గేర్ సంస్థ చూచించిన ఆదేశాల మేరకు మండలంలో 100% పిల్లల కచ్చితంగా ఉండాలని బృహత్ కార్యక్రమంలో వాలంటీర్లు,వెల్ఫేర్ అసిస్టెంట్లు,పంచాయతీ కార్యదర్శులు చురుగ్గా పాల్గొని సంబంధిత విద్యా శాఖాధికారులకు సమాచారం అందిస్తే పాఠశాలలో చేర్చుకొని విద్యార్థులకు విద్యనందించెందుకు కృషి చేస్తారని తెలిపారు. మండలంలో మొత్తం 717 మంది విద్యార్థులను గుర్తించామని వారిని పాఠశాలలో చేర్పించి వారిని నిత్యం పాఠశాలకు వెళ్లేందుకు కృషి చేయాలని,వారి కుటుంబ అవసరాల మేరకు కనీసం ఓపెన్ స్కూల్ లో అయినా చేర్పించి,విద్యనందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంగన్న, ఎంఈఓ-2 జనార్దన్ గౌడ్, సీఆర్పీలు సురేష్, నాగ శేషు, రంగస్వామి, కిషోర్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు,వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం పంపిణీ

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు అర్బన్ పరిధిలోని 31వవార్డుకు చెందిన రేణుకాదేవికి మంగళవారం వార్డు కార్పొరేటర్ మిద్దె చిట్టెమ్మ ఆర్థిక సాయం అందజేశారు. రేణుకాదేవి భర్త జయరాం మృతిచెందడంతో ఆయన కుటుంబానికి తక్షణ సాయం కింద రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సంక్షేమ కార్యదర్శి మహేశ్వరరావు, వాలంటీర్ సంధ్యారాణి, సచివాలయ కన్వీనర్లు రాజు, ఆంజనేయులు, రాముడు, స్వామిరెడ్డి, గృహసారధి వెంకటలక్ష్మమ్మ పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

# ఏకగ్రీవంగా పీఆర్టియు అధ్యక్షుని ఎన్నిక



ఎన్నికైన సభ్యులతో సహోపాధ్యాయులు

**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** బేతంచర్ల పట్టణంలోని స్థానిక పిఆర్టియు కార్యాలయంలో మండల అధ్యక్షుని ఎన్నికలు మంగళవారం వ్యవస్థాపక అధ్యక్షులు వైవి. సుబ్బారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి కే.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. పీఆర్టీయు అధ్యక్షునిగా సివి శ్రీనివాసులు, జిల్లా కౌన్సిలర్ సభ్యునిగా వడ్ల శ్రీనివాసులు, అసోసియేట్ అధ్యక్షుని గా ధనుంజయను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన సభ్యులకు సహోపాధ్యాయులు శుభాకాంక్షలు తెలపగా మండల అధ్యక్షులు సివి శ్రీనివాసులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై నిరంతర పోరాడుతూ,యూనియన్ ను అగ్ర స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు దానమయ్య, జిల్లా కౌన్సిలర్ నాగ సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు వీరారెడ్డి సుధాకర్,తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి రేషన్ వాహనం వెళ్లాలి

## - వైసీపీ యువతనేత

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్** : మంత్రాలయం లోని పలు కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వైఎస్సార్సిసి యువనేత నేత ప్రదీప్‌రెడ్డి పేర్కొన్నారు.



పథకాల గురించి వివరిస్తున్న ప్రదీప్‌రెడ్డి

మంగళవారం రాఘవేంద్రపురం వద్ద సచివాలయం-3 పరిధిలో మొదటి రోజు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ మండల అధ్యక్షులు భీమ్‌రెడ్డి, సర్పంచు తెల్లబండ్ల భీమయ్య ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఇంటికి రేషన్ వాహనం వెళ్లాలని ఎంయు వాహనాలకు సూచించారు. పలు చోట్ల విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారిన విషయాన్ని చర్చించి సమస్యను పరిష్కరించాలని ఎఈ గోవిందును కోరారు. కొంతమంది స్థలాలు లేక పూరి గుడిసెల్లో నివసిస్తున్నామని, వర్షాలు కురిస్తే మా పరిస్థితి అధ్వాన్నంగా ఉంటుందని, మీరే మాకు న్యాయం చేయాలని అడిగితే రెండవ విడత కింద పట్టాల పంపిణీలో ఖచ్చితంగా ఇళ్లస్థలాలను ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మణిమంజరి, ఏఓ జీరా గణేష్, హెడ్ కానిస్టేబుల్ రమణ, కానిస్టేబుల్ రఘు, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల కార్యాలయానికి

# 3 సెంట్ల స్థలం కేటాయిస్తాం

**ఆస్పరి, మేజర్‌న్యూస్:** వికలాంగుల కార్యాలయం కోసం 3 సెంట్ల స్థలం కేటాయిస్తామని వైసీపీ మండల కన్వీనర్ రామాంజనేయులు పేర్కొన్నారు. మండల కేంద్రమైన ఆస్పరిలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మంగళవారం వైసీపీ మండల కన్వీనర్ రామాంజనేయులు, ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్ అమర్నాథ్‌లు మాట్లాడుతూ, వికలాంగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. వికలాంగుల కార్యాలయం కోసం 3సెంట్ల స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. వికలాంగులు గ్రూపులుగా ఏర్పడి సక్రమంగా పొదుపు పాటిస్తే బ్యాంకు రుణాలను మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, ఆదిశేషయ్య, వీరాంజనేయులు, వీరశేఖర్, వీరేంద్ర, వీరేష్, లక్ష్మన్న, నాగలక్ష్మీలు పాల్గొన్నారు.

# భ్రూణ హత్యలను నివారిద్దాం

## - లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ కేంద్రాలను ఊపేక్షించొద్దు

## - సబ్ కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

**ఆదోని, మేజర్‌న్యూస్ :** సమాజంలో లింగ అసమానతలకు కారణమవుతున్న భ్రూణహత్యలను సంపూర్ణంగా నివారించాలని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ, పిసిపిఎన్‌డిటి చట్టాన్ని ఉల్లంఘిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని సబ్ కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ భవనంలో భ్రూణహత్యలను నివారించడం పిసిపిఎన్‌డిటి చట్టంపై డివిజన్‌లోని స్కానింగ్ సెంటర్ల యజమాన్యం, గైకనలాజిస్టు డాక్టర్లకు అవగాహన కల్పించారు. సమావేశంలో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, తల్లిదండ్రుల ఆలోచన విధానంలో మార్పులు తీసుకురావడం ద్వారానే భ్రూణ హత్యలను నివారించగలమన్నారు. లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ కేంద్రాలపై చట్టపరమైన చర్యలు చర్యలు తప్పవన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 50వేలు జరిమానా నుండి 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడుతుందన్నారు. ఆదోని డివిజన్ పరిధిలో ఉన్న 48 స్కానింగ్ కేంద్రాలను ప్రతి నెలకొక్కసారి తనిఖీ చేసి నూతన రిజిస్ట్రేషన్లు, రెన్యూవల్ సిబ్బంది, పరికరాల్లో మార్పులు వంటి అంశాలపై తనిఖీ చేసి, నిబంధనలకు విరుద్ధంగా స్కానింగ్ సెంటర్లను, అనుమతులు రద్దు చేస్తామన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ డాక్టర్ సత్యవతి, డాక్టర్ మాధవి లత, పిసిపిఎన్‌డిటి జిల్లా నోడల్ అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ పార్థసారధి, డిస్టిక్ మానటరింగ్ కన్సల్టెంట్ సుమలత పాల్గొన్నారు.

# బిసిలలో ఐకమత్యం తీసుకురావడానికే బిసివై పార్టీ



బిసివై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్‌తో యాదవ సంఘం నాయకులు

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో బిసి లలో ఐక్యమత్యం తీసుకురావడానికే భారత చైతన్య యువజన పార్టీ ఏర్పాటు చేశామని పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ అన్నారు.మంగళవారం అదోనిలో ఆలూరు మండలం మొలగవల్లి కి చెందిన యాదవ సంఘం నాయకులు రంగస్వామి యాదవ్, రాంనాథ్ యాదవ్,వరుణ్ యాదవ్, గోపాల్,మాణిక్య,సూరి,రామాంజనేయులు,చిట్టి,రాముడు, గౌతం కృష్ణ, నాగేష్ లు రామచంద్ర యాదవ్ కు పూలమాల వేసి శాలువా తో సత్కారం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో కోటి రూపాయలతో శ్రీ కృష్ణ దేవాలయం నిర్మిస్తున్నామని దేవాలయం నిర్మాణం కు సహకరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించారు. అలాగే జిల్లాకు మళ్లీ ఈ నెలాఖరులో వస్తానని అప్పుడు సంఘం నాయకులను కలుస్తామని తెలిపారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు వెంకటేష్,ముని,చంద్ర లు పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లలను పాఠశాలలకు పంపేందుకు కృషి చేయాలి

**– వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి డ్రాపవుట్స్‌ను గుర్తించాలి– జిల్లా కలెక్టర్**



బయట తిరుగుతున్న యువకుడిని ప్రశ్నిస్తున్న కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ సర్వేలో భాగంగా చిన్నచిన్న కారణాల వల్ల బడికి వెళ్లని బడిఈడు పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలలకు పంపేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్ పిలుపునిచ్చారు. మంగళవారం డీఈఓ కార్యాలయంలోని జీఈఆర్ సర్వేపై ఏర్పాటు చేసిన కమాండ్ రూంను పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్‌సర్వేలో భాగంగా వాలంటీర్లు అన్ని గ్రామాల్లో ఇంటింటికి తిరిగి బడిబయట ఉన్న పిల్లలను గుర్తించి పాఠశాలలకు పంపేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. మండల తహశీల్దార్లు, ఎంపీడీఓలు, కమిషనర్, ఎంఈఓ, పాఠశాల హెడ్మాస్టర్ల ఆధ్వర్యంలో 60మంది వాలంటీర్ల బృందంగా ఏర్పాటై దీర్ఘకాలికంగా బడులకు వెళ్లని పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేయాలన్నారు. పాఠశాలల్లో నమోదు చేయించి జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేయాలని డీఈఓను ఆదేశించారు. 5–18 సంవత్సరాల లోపు పిల్లలందరూ బడిబయట ఉండకుండా చూడాలన్నారు. ఆరు సచివాలయాలను జోనల్‌గా తీసుకుని సర్వేలో గుర్తించిన బడి ఈడు పిల్లలను ఖచ్చితంగా పాఠశాలల్లో ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని విద్యాశాఖాధికారులను ఆదేశించారు. రూరల్ మండలాల్లో డ్రాపవుట్స్ లేరని, నందికొట్కూరు, ఆళ్ళగడ్డ, ఆత్మకూరు తదితర పట్టణ ప్రాంతాల్లో అదనంగా మరొక జిల్లా అధికారిని ఏర్పాటు చేసి డ్రాపవుట్స్ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జీఈఆర్ సర్వేపై విద్యార్థి సంఘాలతో సమావేశం నిర్వహించి డ్రాపవుట్స్ ఉన్న పిల్లలను గుర్తించి బడులకు పంపేలార్యలు తీసుకోవాలని సూచించామని డీఈఓ కలెక్టర్‌కు నివేదించారు. జిల్లా కలెక్టర్ ఎస్పీజీ మైదాన సమీపంలో ఉన్న ముగ్గురు పిల్లల వివరాలు అడిగి తెలుసుకుంటూ ఎందుకు బడిబయట ఉన్నారని తిరిగి పాఠశాలలకుపంపేలాచర్యలుతీసుకోవాలనిఅధికారులను ఆదేశించారు.

## పొంచి ఉన్న ప్రమాదం

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** యాగంటి నుండి కటికవానికుంట వెల్లే దారిలో యాగంటికి ఎగువ భాగాన సైడ్‌వాల్ పడిపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. యాగంటికి వచ్చే భక్తులు కటికవానికుంట మీదుగా మద్దిలేటిస్వామి దర్శనానికి మరియు రంగాపురం మీదుగా డోన్ వెల్లే ప్రయాణికులు ఎక్కువగా తిరుగుతుంటారు కటికవానికుంట వరకు భారీ మలుపులతో కూడిన రోడ్డు ఉండటంతో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా గతంలో రోడ్డుకు సైడ్‌వాల్ నిర్మించడం జరిగింది. అయితే అక్కడక్కడ సైడ్‌వాల్ పడపోవడంతో అటుసైడుగా వస్తున్న వాహనాలు అదుపుతప్పితే కొండపై నుంచి కిందికిపడిపోయే అవకాశం ఉన్నందున ఇప్పటికైనా అధికారులు స్పందించి వాల్ పడిపోయినచోట మళ్లీ నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.



పడిపోయిన సైడువాల్

## విస్తరణలో కోల్పోయిన సాగర్ పవర్ ప్లాంట్‌కు పొలం పరిశీలన..జేసీ



మ్యాప్‌ను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

**పాములపాడు, మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని ఎర్రగుడూరు గ్రామం వద్ద భూ బదలాయింపుకు నిర్ణయించిన స్థలాన్ని మంగళవారం జెసి రాహుల్ కుమార్ రెడ్డి పరిశీలించారు అనంతరం బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ వద్ద లూప్ కెనాల్ విస్తరణలో భాగంగా సాగర్ పవర్ ప్లాంట్ కంపెనీకి చెందిన స్థలం కోల్పోయిన ప్రాంతాన్ని పరిశీలించారు. లుక్ కెనాల్ తవ్వకం గురించి ఎప్పటి నుంచి పనులు జరుగుతున్నాయని బానకచర్ల రెగ్యులేటర్ సామర్థ్యం నీటి ప్రవాహ వివరాలు తెలుగు గంగ ఛానల్ బి ఎం ఎస్ ఎస్ వాటి పై ఈ మనోహర్ రాజుకు వివరాలు అడిగి తెలుసుకున్నారు జెసి విలేకరులతో మాట్లాడుతూ సర్వేనెంబర్ 507 ఏలో సాగర్ పవర్ ప్లాంట్ కంపెనీకి చెందిన 1.18 ఎకరాలు విస్తరణలో పొలం పొలం లూప్ కెనాల్ విస్తరణలో కోల్పోవడం జరిగిందన్నారు ఈ కంపెనీ వారికి అదే విలువ గల భూమిని బదలాయించాలని జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఇందుకుగాను ఎర్రగుడూరు గ్రామం వద్ద సర్వే నంబర్ 414ఏ,421 డి సర్వే నంబర్లలో గల 0.34 సెంట్లు స్థలాన్ని ఇవ్వాలని కోరారని ఎందుకు పరిశీలించేందుకు వచ్చినట్లు వివరించారు ఎందుకు సంబంధించిన వివరాలను స్థానిక అధికారుల ద్వారా తెలుసుకొని ప్రత్యేక ఫైల్ సిద్ధం చేయాలని ఆదేశించారు.

**మాకు న్యాయం చేయండి సారూ..:** ఎర్రగుడూరు గ్రామానికి చెందిన



జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న బాధితులు

రైతు బండ్ల వెంకటరామయ్య అనే రైతు జెసిని కోరారు. 1983 వ సంవత్సరం ఎస్ఆర్ఎంసి కాల్వ పనుల్లో విస్తరణలో సర్వేనెంబర్ 421/డిలో 18 ఎకరాలు పొలం ఉందని మూడు పర్యాయాలు స్థలం సేకరించారనిచివరకు75సెంట్లుస్థలంకు సంబంధించిన డబ్బులు ఇవ్వలేదని ఈ విషయంపై పలుమార్లు స్పందనలు అర్జీలు ఇచ్చిన పట్టించుకోవడంలేదని వాపోయారు ఈ విషయం పరిశీలించాలని ఆర్డిఓ దాసు, తహసిల్దార్ రత్న రాధికను ఆదేశించారు.

**భూములు ఇచ్చి ఆదుకోండి :** గ్రామాన్నికి చెందినదళితులు జెసికి వినతి పత్రం ఇస్తూ అయ్యా 40 సంవత్సరాల నుండి గ్రామంలో నివసిస్తున్నామని ఒక్క సెంటు కూడా భూమి లేదని కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని వాపోయారు ప్రతి కుటుంబానికి ఒక ఎకరా చొప్పున పంపిణీ చేయాలని కోరుతూ పలువురు మహిళలు వినతిపత్రం అందజేశారు గోపికృష్ణ ఈ ఈ మనోహర్ రాజు డి ఈ హరినాథ్ బాబు ఏ ఈ విశ్వనాథ్ రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## కర్నూలు నుంచి విజయవాడకు రైలును ప్రతిరోజు కొనసాగించాలి

**– పార్లమెంటు సమావేశాల్లో ఎంపీ విజ్ఞప్తి**



మాట్లాడుతున్న ఎంపీ సంజీవకుమార్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కర్నూలు నుంచి విజయవాడ రైలును ప్రతిరోజు కొనసాగచచాలని కర్నూలు ఎంపీ సంజీవ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం న్యూ ఢిల్లీ పార్లమెంటు శీతకాల సమావేశాల్లో ఎంపీ వివిధ విభాగాలపై చర్చించారు. రైల్వే పునరావాస కోచ్ వర్క్‌షాప్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కోరారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కర్నూలుకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. కర్నూలు ప్రాంతంలో 55శాతం అధిక డిపెండెన్సీ రేషియో, 65శాతం తక్కువ అక్షరాస్యత, 29శాతం తక్కువ పట్టణీకరణ, యువ శ్రామిక శక్తితో సవాళ్లుగా ఉన్నాయన్నారు. ఈ సమస్యలను మానవీయ స్పర్శతో పరిష్కరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి మాకు సహాయం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంతానికి మంచి రైల్వే కనెక్టివిటీ అందించాలన్నారు. దేశంలోని అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధి జరగాలన్నారు. రైల్వే అధికారులు మానవతా ధృక్పథంతో ఈ సమస్యకు పరిష్కారం చూపాలని ఎంపీ కోరారు.

## ఎస్సీ ,ఎస్టీ హత్యాయత్నం కేసు నమోదు



కొన ఊపిరితో ఉన్న మేఘన

**కర్నూలు క్రైం,మేజర్‌న్యూస్ :** నగరంలోని వీకర్ సెక్షన్ కాలనీలోఉంటున్న హరిక్రిష్ణ అతని తల్లి,తండ్రి పై హత్యాయత్నం,అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు నాల్గవపట్టణ ఎస్సై కిశోర్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే వీకర్ సెక్షన్ కాలనీలో నివాసముంటున్న వడ్డె హరిక్రిష్ణ అనే వ్యక్తి మూడు నెలల క్రితం మేఘన అనే మహిళను ప్రేమించి వివాహం చేసుకున్నాడు.గత కొన్ని రోజులుగా ఆమెను తన పుట్టింటి నుండి డబ్బులు తీసుకొని రమ్మని వేధిస్తూ..నిన్ను వివాహం,చేసుకున్నప్పటి నుండి నా జీవితం చెడిపోయిందని,రోజు గొడవ పడుతుండేవాడని మంగళవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో భర్త,తల్లి,తండ్రి కలిసి కాళ్ళు చేతులు కర్రలతో మేఘన పై దాడి చేశారు.దీంతో మేఘన స్పృహ కోల్పోయి క్రింద పడగా చుట్టూ ప్రక్కల వారు చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో మేఘన పరిస్థితి విషమంగా ఉండడంతో బాధితురాలు తల్లి నాల్గవ పట్టణ పోలీసులను ఆశ్రయించింది.ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు హరిక్రిష్ణ అతని తల్లి,తండ్రి పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ హత్యాయత్నం కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## కోటపాడులో బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్‌:** మండల కేంద్రమైన కొలిమిగుండ్లలోని కోటపాడు గ్రామంలో బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ ముందస్తు చర్యలు తీసుకోలేని అసమర్థ సి.ఎం జగన్ రెడ్డి అని అన్నారు. వరదలు, తుఫాన్‌లు వచ్చినా కరువు పరిస్థితులు తలెత్తినా రైతుల్ని ఆదుకోవాలనే కనీస స్పృహ కూడా వైసీపీ నాయకులకు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మిచౌంగ్ తుఫాన్ ఎఫెక్ట్ కంటే పక్క రాష్ట్ర రాజకీయాలు ఎఫెక్ట్ జగన్ రెడ్డికి బాగా తగిలిందని ఎద్దేవా చేశారు. మిచౌంగ్ తుఫాన్ ప్రభావం రాష్ట్రంపై తీవ్రంగా ఉంది. రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం ఎలాంటి ముందస్తు సహాయ చర్యలు చేపట్టలేదు. యంత్రాంగాన్ని సమాయత్తం చేయడంలో విఫలమైందని ధ్వజమెత్తారు. రైతుల వద్దకు ఎందరు సిబ్బంది అధికారులు వెళ్లారు అని బీసీ నిలదీశారు. టీడీపీ హయాంలో ఇలాంటి పరిస్థితి వచ్చినప్పుడు అధికారులు అందరినీ రైతులకు అందుబాటులో ఉంచి అప్రమత్తం చేసినట్లు తెలిపారు. జగన్ రెడ్డి బిక్కుబిక్కుమంటూ తాడేపల్లి ప్యాలెస్ దాటి బయటకు రావడం లేదు. ప్రచండ వేగంతో మిచౌంగ్ తుఫాన్ రాష్ట్రాన్ని కమ్మేస్తుంటే రైతుల్ని మత్సకారుల్ని ఆదుకోవాల్సిన బాధ్యత ముఖ్యమంత్రికి లేదా అని తెలిపారు. టీడీపీ ప్రభుత్వంలో ఇలాంటి సందర్భాల్లో చంద్రబాబు నేరుగా రైతుల వద్దకు వెళ్లి వారికి అండగా నిలిచారు. అలానే వేటకు వెళ్లడం వీలుకానప్పుడు మత్స్యకారుల కుటుంబాలకు ఆర్థిక సహాయం నిత్యావసరాలు అందించారు. ఈ ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి పక్క రాష్ట్రంలో జరిగిన పరిణామాలు చూసి మైండ్ బ్లాక్ అయ్యింది. దాంతో ఏపీలో తన పరిస్థితి తన ప్రభుత్వ పరిస్థితి ఏమిటనే భయం పట్టుకుంది. ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని వారికి వెన్నుదన్నుగా నిలవలేని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వారం వారం బటన్ నొక్కుడు అంటూ ప్రచార పిచ్చితో ప్రజల సొమ్ము తన సాక్షి దినపత్రికకు, తనకు బాగా ఊదే మీడియాకు దోచిపెడుతున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన నాయకులు, ఎం.వి శివరామిరెడ్డి, ఎం.శివారెడ్డి, సూరి, కె.పి వెంకటేష్, నాగ చౌడయ్య, ఓబులేసు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.



టీడీపీ పథకాలను వివరిస్తున్న బీసీ జనార్ధన్ రెడ్డి

## చిన్నపార్కుకు గ్లౌ గార్డెన్‌గా పేరు మార్పు

**– బహిరంగ వేలంలో రూ. 1.20కోట్లు పలికిన పార్కు నిర్వహణ**

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:**

నగర పాలక సంస్థ పరిధిలోని చిన్నపార్కు(పొట్టిశ్రీరాములు)ను ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు, పార్కును అభివృద్ధి చేసి ఆ పార్కును గ్లౌ గార్డెన్‌గా పేరు మార్చుతున్నట్లు నగర కమిషనర్ భార్గవతేజ తెలిపారు. మంగళవారం పార్కు నిర్వహణ కోసం బహిరంగ వేలం కార్యక్రమాన్ని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించారు. ఈ బహిరంగ వేలంలో 8మంది కాంట్రాక్టర్లు పాల్గొని పోటాపోటీగా టెండర్లు పాడారు. వారిలో ఆర్.మంజునాథ సర్వీసెస్ అనే సంస్థ రూ. 1.25కోట్లు పాడి పాటను దక్కించుకున్నారు. పార్కు లీజు మూడు సంవత్సరాలపాటు ఉంటుందని, దాంతోపాటు 6నెలల సెక్యూరిటీ డిపాజిట్‌ను అడ్వాన్స్‌ను ఒక వారంరోజు చెల్లించాలని, అదే తేదీ నుంచి ఒక వారంలోపు బ్యాంక్ అకౌంట్ అర్థరైజ్డ్ బుక్, 6నెలల చెక్కును ఇవ్వాలన్నారు. కాంట్రాక్టర్ మూడు నెలల అద్దె చెల్లించకపోతే వేలం పాటలో రెండవ పాటదారుడికి గ్లౌ గార్డెన్ పార్కు నిర్వహణను అప్పగించడం జరుగుతుందన్నారు. వేలంపాటతోపాటు జీఎస్టీ 18శాతం, స్టాంప్ డ్యూటీ 1శాతం ప్రతి నెలా 10వతేదీలోపు బాడుగ చెల్లించాలని కమిషనర్ తెలిపారు. త్వరలో వెంకటరమణకాలనీకు వెళ్లే దారిలో పంప్‌హౌస్ దగ్గర నిర్మించిన షాపుల బహిరంగ వేలాన్ని ఇదే తరహాలో చేపడతామన్నారు. గార్డెన్‌లో ప్రవేశ రుసుం పెద్దలకు రూ. 10, చిన్నారులకు రూ. 5లతోపాటు రెస్టారెంట్, ఇండోర్, ఔట్‌డోర్ గేమ్స్ ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలతో గార్డెన్‌ను అలంకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వో జునైద్, ఆర్ఐలు వాజీద్, మన్సూర్, సాదిక్‌హుసేన్, ఖలీల్, సోహెల్‌అహమ్మద్, రాజు, సిబ్బంది పాల్గొన్నారు.